


జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 21 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం - 05 - జులై- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## మోదీయే నాకు స్ఫూర్తి...

# ఐటీ దిగ్గజ సంస్థలకు బంపర్ ఆఫర్

- జాతీయ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చిన నారా లోకేశ్
- రూపాయికే కాగ్నిజెంట్‌కు 21 ఎకరాల భూమి కేటాయింపు
- 99 పైసలకే టీసీఎస్‌కు స్థలం.. భారీగా ఉద్యోగాల కల్పన
- మూడు రాజధానుల ప్రతిపాదనను ప్రజలు తిరస్కరించారు
- తెలంగాణతో సఖ్యతకే ప్రాధాన్యం ఇస్తామని స్పష్టీకరణ



2

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టాటా మోటార్స్‌కు రూపాయికే భూమి కేటాయించిన స్ఫూర్తితో, ఏపీలోనూ అదే తరహా విధానాన్ని అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. విశాఖపట్నాన్ని అంతర్జాతీయ ఐటీ హబ్‌గా మార్చడమే లక్ష్యంగా, దిగ్గజ సంస్థలకు నామమాత్రపు లీజు ధరలకు భూములు కేటాయిస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మేరకు నారా లోకేశ్ వెల్లడించారు. రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని లోకేశ్ అన్నారు. ఇందులో భాగంగా, ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ కాగ్నిజెంట్‌కు కేవలం ఒక్క రూపాయి

# పీ 4 అమలులో కీలక పరిణామం

- పీ-4 పథకం సమర్థవంతంగా అమలు కావడం కోసం రెండు కమిటీలు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారు.
- పీ -4 అమలు, పర్యవేక్షణ కోసం జిల్లా, నియోజకవర్గ స్థాయి ఛాప్టర్లు ఏర్పాటుకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.
- పీ-4 అమల్లో బాపట్ల జిల్లా నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.



మిగతాది 2లో

అమరావతి, జులై 04: పీ-4 అమలులో ఏపీ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తుంది. అందులో భాగంగా పీ 4 భవిష్యత్తు కార్యాచరణపై సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం వెలగపూడిలోని సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీ-4 పథకం సమర్థవంతంగా అమలు కావడం కోసం రెండు కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పీ -4 అమలు, పర్యవేక్షణ కోసం జిల్లా, నియోజకవర్గ స్థాయి ఛాప్టర్లు ఏర్పాటుకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఈ కమిటీల్లో ఇన్‌ఛార్జ్ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా, నియోజకవర్గం స్థాయి అధికారులు సభ్యులుగా ఉండనున్నారు. ఇక పీ-4 లోగోను సీఎం చంద్రబాబు ఖరారు చేశారు. ఆగస్టు 15వ తేదీ నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలు, లక్ష మంది మార్గదర్శకులను గుర్తించేలా లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. పీ-4 అమల్లో బాపట్ల జిల్లా నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## నా ప్రార్థనలకు సమాధానం లభించి తీరుతుందన్న డీకే

- త్వరలో డీకే ముఖ్యమంత్రి అంటూ
- ఎమ్మెల్యే వ్యాఖ్యల నేపథ్యంలో కలకలం
- ఐదేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా ఉంటానన్న సిద్ధరామయ్య
- ప్రస్తుతానికి అధిష్ఠానం ఆదేశాలను పాటిస్తానని శివకుమార్ స్పష్టీకరణ



2

## అల్లూరి వంటి గొప్ప యోధుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది

- అల్లూరి జయంతి వేడుకల్లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- హనుమంతుడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టామని వెల్లడి
- పాకిస్థాన్‌కు, ప్రపంచానికి మన బలమేంటో తెలిసిందన్న కేంద్ర మంత్రి
- అల్లూరి పుట్టిన గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడి

ఢిల్లీ : హనుమంతుడి స్ఫూర్తితోనే పాకిస్థాన్‌పై 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతంగా పూర్తి చేశామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్‌తో పాటు యావత్ ప్రపంచానికి భారత్ బలమేంటో స్పష్టంగా చూపించామని ఆయన అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో మిగతా..2లో



## వైఎస్సార్సీపీ ఎలా అధికారంలోకి

# వస్తుందో చూస్తాం

- వైఎస్సార్సీపీ నేతలు రౌడీయిజం, గూండాయిజంతో ప్రజలను భయపెట్టి వేధించారు
- 2029లో వైఎస్సార్సీపీ ఎలా అధికారంలోకి వస్తుందో చూస్తామని సవాల్



అమరావతి : సగటు మనిషిని బెదిరించడం వల్లే వైఎస్సార్సీపీకి ఈ పరిస్థితి వచ్చిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రకాశం జిల్లా నరసింహపురంలో తాగునీటి పథకానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో పవన్ ప్రసంగించారు. 2029లో అధికారంలోకి వస్తే మా అంతు చూస్తామని వైఎస్సార్సీపీ నేతలు అంటున్నారు. అసలు వైఎస్సార్సీపీ అధికారంలోకి రావాలి కదా? ఎలా అధికారంలోకి వస్తుందో మేమూ చూస్తామని పవన్? అన్నారు. వ్యక్తిగతంగా తనకు ఎవరిపై కక్ష ఉండదన్న ఆయన, గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్‌ను పట్టించుకోలేదన్నారు. రౌడీయిజం, గూండాయిజంతో భయపెట్టి వేధించారని, మంచినీరు అందించాలన్న మిగతా..2లో

## 'ఆపరేషన్ సిందూర్'తో దేశ సత్తా చాటామన్న హెూంమంత్రి



- పూణెలో నేషనల్ డిఫెన్స్ అకాడమీలో మాట్లాడిన అమిత్ షా
- పహల్గామ్ దాడికి ప్రతీకారంగా పాక్ ఉగ్రశిబిరాల ధ్వంసం
- దేశ రక్షణలో ప్రభుత్వ నిబద్ధతకు ఇదే నిదర్శనమని వ్యాఖ్య
- పీష్వా బాజీరావ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అమిత్ షా
- శివాజీ, పీష్వాల వల్లే భారత నిర్మాణం నిలిచిందని ప్రశంస

ఢిల్లీ : దేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం, భారత సాయుధ దళాలు ఎంత నిబద్ధతతో ఉన్నాయో చెప్పడానికి 'ఆపరేషన్ సిందూర్' ఒక గొప్ప ఉదాహరణ అని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను మిగతా..2లో

## సరిహద్దులో భారత్‌?కు

# ముగ్గురు శత్రువులు

- ఆపరేషన్ సిందూర్ వేళ పాక్‌కు డ్రాగన్, టర్కీల సైనిక సాయం
- చైనా ఆయుధాలకు లైవ్ ల్యాబ్‌లా పాక్
- ఫిక్కీ సదస్సులో డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ రాహుల్ ఆర్.సింగ్ వ్యాఖ్యలు

### భారత డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్



2

ఢిల్లీ : భారత్‌కు ఒక సరిహద్దులో ఏకంగా ముగ్గురు విరోధులు ఉన్నారని డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ (సామర్థ్యాల పెంపు, నిర్వహణ సహకారం) లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్.సింగ్ అన్నారు. బార్డర్‌లో ఎదురుగా పాకిస్థాన్ కనిపిస్తున్నప్పటికీ, దాని వెనుక చైనా ఉందని ఆయన తెలిపారు. శుక్రవారం ఢిల్లీలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్

# జూబ్లీహిల్స్ ఎన్నికపై దృష్టి పెట్టాలి

- కాంగ్రెస్ పార్టీ పదవులను క్యాజువల్‌గా తీసుకోవద్దని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.
- పార్టీ పదవులతోనే నేతలకు గుర్తింపు, గౌరవమని ఉద్ఘాటించారు.
- రాజకీయాల్లో నేతల ఎదుగుదలకు ఇది చాలా ఉపయోగపడుతుందని చెప్పుకొచ్చారు.
- రాబోయే రోజుల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.




మిగతాది 2లో

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఎన్నికపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఉప ఎన్నికలో మూడు పార్టీలు కలిసి బరిలోకి దిగుతాయని చెప్పుకొచ్చారు. ఉప ఎన్నికను సమర్థవంతంగా ఎదుర్కొవాలని దిశానిర్దేశం చేశారు. ఇవాళ(శుక్రవారం) గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఇన్‌చార్జ్ మంత్రులు ప్రతి అంశాన్నీ సీరియస్‌గా తీసుకోవాలని ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. క్రమశిక్షణ విషయంలో సీరియస్‌గా ఉండాలని ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ పదవులు వెంటనే భర్తీ చేయాలన్నారు. పార్టీ కమిటీల్లో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రమశిక్షణ విషయంలో సీరియస్‌గా ఉండాలని హుకుం జారీ చేశారు.

## మూడు రంగుల జెండా పట్టి

# 4 కోట్ల మందిని చైతన్య పరిచాం

- 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు 70 లక్షల మంది రైతులకు అందించామని వెల్లడించారు.
- అన్నపూర్ణ క్యాంటీన్లకు ఇందిరమ్మ పేరు పెడితే ప్రతిపక్షాలు నానా యాగీ చేస్తున్నాయని మండిపడ్డారు.
- తాము అధికారంలోకి వచ్చినపుడు తమ ప్రభుత్వం మూన్నాళ్ల ముచ్చటేనని ఎగతాళి చేశారని,



హైదరాబాద్ : తెలంగాణలో తమకు తిరుగులేదని విర్రవీగుతున్న దొరల గడీని బద్దలు కొట్టి మూడు రంగుల జెండా పట్టి 4 కోట్ల మందిని ఉత్తేజపరిచి దొరలను తరిమికొట్టామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నేడు హైదరాబాద్ లోని ఎల్బీ నగర్లో నిర్వహించిన కాంగ్రెస్ సామాజిక న్యాయ సమర భేరి సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా.. తాము అధికారంలోకి వచ్చినపుడు తమ ప్రభుత్వం మూన్నాళ్ళ ముచ్చటేనని ఎగతాళి చేశారని, నేడు సక్సెస్ ఫుల్ గా ప్రజా పాలనను, సంక్షేమ పాలనను అందిస్తున్నామని అన్నారు. తాము ఎక్కడ విఫలం అవుతామా అని ఎదురు చూస్తున్న ప్రతిపక్షాలకు చెంప పెట్టులాగా కేవలం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు 70 లక్షల మంది రైతులకు అందించామని వెల్లడించారు. మిగతా..2లో

## జూబ్లీహిల్స్ ఎన్నికపై దృష్టి పెట్టాలి: సీఎం రేవంత్‌రెడ్డి

పార్టీ పదవులు భర్తీ చేయడంలో టీపీసీసీ చీఫ్ ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. లోకల్ బాడీ ఎన్నికల్లో నేషనల్ నరేటివ్ బిల్డప్ చేసుకోవాలని సూచించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇచ్చేందుకు సాధ్యమైనంత వరకు ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలోనే అన్నిరాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. కేంద్రప్రభుత్వం మెడలు వంచి జనగణనలో కులగణన చేసేలా చేయడంలో మనం విజయం సాధించామని వ్యాఖ్యానించారు. విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనలో మనం చాలా విజయాలు సాధించామని చెప్పుకొచ్చారు. తాను టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో 45 లక్షల మందితో క్రియాశీలక సభ్యత్వం చేయించానని గుర్తుచేశారు. యూత్ కాంగ్రెస్, , పార్టీ జిల్లా అధ్యక్షుల్లో చాలా మందికి కాంగ్రెస్ ప్రభుత్వంలో పదవులు వరించాయని స్పష్టం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. పార్టీ పదవులను క్యాజువల్‌గా తీసుకోవద్దని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. పార్టీ పదవులతోనే నేతలకు గుర్తింపు, గౌరవమని ఉద్ఘాటించారు. రాజకీయాల్లో నేతల ఎదుగుదలకు ఇది చాలా ఉపయోగపడుతుందని చెప్పుకొచ్చారు. రాబోయే రోజుల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లు, జమిలి ఎన్నికలు ప్రభావితం చేయబోతున్నాయని చెప్పుకొచ్చారు. నూతన నాయకత్వానికి 2029 ఎన్నికలు వేదిక కావాలని సూచించారు. మీరు నాయకులుగా ఎదగాలంటే ఇప్పటి నుంచే కష్టపడాలని మార్గనిర్దేశం చేశారు. గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో పర్యటించి సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. మన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. మనందరం కలిసికట్టుగా ఈరోజు నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుని కష్టపడి మళ్లీ రెండోసారి కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. తెలంగాణలో వచ్చే పదేళ్లు కాంగ్రెస్‌దే అధికారమని ధీమా వ్యక్తం చేశారు. సుదీర్ఘ కాలం ప్రజాప్రతినిధిగా ఎన్నికైన అరుదైన ఘనత మల్లికార్జున ఖర్గేదని కొనియాడారు. ఖర్గేని నేతలు స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని సూచించారు. పార్టీ పదవితోనే అందరికీ గౌరవం, గుర్తింపు వస్తాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## నా ప్రార్థనలకు సమాధానం లభించి తీరుతుందన్న డీకే

కర్ణాటక రాజకీయాల్లో ముఖ్యమంత్రి పదవిపై నెలకొన్న చర్చకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తన తాజా వ్యాఖ్యలతో మరోసారి ఆజ్యం పోశారు. ముఖ్యమంత్రి కావాలన్న తన బలమైన కోరిక ఏదో ఒక రోజు నెరవేరుతుందన్న నమ్మకాన్ని ఆయన పరోక్షంగా వ్యక్తం చేశారు. ఆయన రాజకీయ ఆశయాలపై మీడియా ప్రశ్నించగా తెలివిగా స్పందించారు. "ప్రయత్నాలు ఫలించకపోయినా నేను బలంగా కోరుకున్న దాని కోసం చేసిన ప్రార్థనలకు సమాధానం దొరకకుండా పోదు" అని డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. అయితే ప్రస్తుతం రాజకీయాలు చర్చించే సమయం కాదని, రాష్ట్ర శ్రేయస్సే ముఖ్యమని అన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తమకు నాయకుడని, అధిష్ఠానం సూచనల మేరకే పనిచేస్తామని స్పష్టం చేశారు. ఇటీవల కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ మరో రెండు మూడు నెలల్లో డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని చెప్పడం రాజకీయంగా దుమారం రేపింది. ఈ ఊహాగానాలకు తెరదిస్తూ ఐదేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. గతంలో కూడా ముఖ్యమంత్రికి మద్దతుగా నిలవడం తప్ప తనకు మరో మార్గం లేదని, అధిష్ఠానం ఏది చెబితే అది చేస్తానని డీకే శివకుమార్ పేర్కొన్నారు.

## అల్లూరి వంటి గొప్ప యోధుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది: రాజ్‌నాథ్ సింగ్

ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, "మేము పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నాం తప్ప, అక్కడి సాధారణ పౌరులను కాదు" అని స్పష్టం చేశారు. అనంతరం అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు. "భారతదేశం కోసం అల్లూరి వంటి గొప్ప వీరుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది. అడవి నుంచి విప్లవ జ్వాలను రగిలించి, గెరిల్లా యుద్ధ నైపుణ్యాలతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన ధీశాలి ఆయన" అని గుర్తుచేశారు. గిరిజనుల హక్కుల కోసం, వారి ఆత్మగౌరవం కోసం అల్లూరి వీరోచితంగా పోరాడారని అన్నారు. "బానిసత్వంతో కాకుండా ఆత్మాభిమానంతో బతకాలని అల్లూరి జీవితం మనకు నేర్పుతుంది" అని పేర్కొన్నారు. ఆయన జన్మించిన గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని క్షత్రియ సేవా సమితి (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్), భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సంయుక్తంగా నిర్వహించాయి.

## 'ఆపరేషన్ సిందూర్'తో దేశ సత్తా చాటామన్న హోంమంత్రి

మన సైన్యం ధ్వంసం చేసిందని ఆయన గుర్తు చేశారు. పూణెలోని నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డీఏ)లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఎన్‌డీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పీష్వా బాజీరావ్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, సైనిక నాయకత్వాన్ని తీర్చిదిద్దే ఎన్‌డీఏ ప్రాంగణంలో పీష్వా బాజీరావ్ స్మారకాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సముచితమని అభిప్రాయపడ్డారు. "భారత స్వాతంత్ర్య సంగ్రామం ఛత్రపతి శివాజీ మహారాజ్‌తో ప్రారంభమైంది. ఆ పోరాట స్ఫూర్తిని పీష్వాలు మరో వందేళ్లపాటు ముందుకు నడిపించారు. వారు లేకపోయి ఉంటే మన దేశ ప్రాథమిక స్వరూపం నిలిచిపోయేదే కాదు" అని అమిత్ షా పేర్కొన్నారు. కేవలం 40 ఏళ్ల వయసులోనే బాజీరావ్ ఎవరూ సాధించలేని విధంగా చరిత్ర సృష్టించారని ఆయన కొనియాడారు. ఈ పర్యటనలో భాగంగా అమిత్ షా నగరంలో జైరాజ్ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్‌ను కూడా ప్రారంభించారు.

## పీ 4 అమలులో కీలక పరిణామం

అదే విధంగా పీ-4 పథకం అమలుపై ప్రజల్లో నెలకొన్న సందేహాలను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు దృష్టికి ఎమ్మెల్యేలు తీసుకు వెళ్లారు. పీ-4 వల్ల సంక్షేమ పథకాల్లో కోత ఉండదని.. ఇది సంక్షేమానికి అదనమని ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.పీ-4 పథకంపై ప్రజల్లోని అపోహలను తొలగించాలని వారికి ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆదేశించారు. బంగారు కుటుంబాలకు సరైన సమయంలో సహకారం.. నిరంతర గైడెన్స్ ఇవ్వడమనేది మార్గదర్శకులు బాధ్యతగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ రోజు జరిగిన స్వర్ణాంధ్ర పీ 4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం కావడంతో... మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఇక జూమ్‌లో జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు, జిల్లా, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.

## బీసీల్లో అంతా నాయకులే.. నాయకత్వమే లేదు!

బీసీలలో నాయకులెక్కువే, కానీ నాయకత్వమే తక్కువ అన్న డా. జయశంకర్ మాటలను ఆషామాషీగా తీసుకోవద్దు. ఇప్పటివరకు బీసీలకు జరిగిన అన్యాయానికి బాధ్యత ఒకరి మీదే వేయడం సరైనది కాదు. నాయకులు, ప్రజలు ఇద్దరూ సమాన బాధ్యత వహించాలి. నాయకులు తన ప్రయోజనాల కోసం పని చేస్తే, ప్రజలు ప్రశ్నించాలి. ప్రజలు మౌనంగా ఉంటే, నాయకులు అధికారం కోసం బీసీలను వాడుకుంటూనే ఉంటారు.. బీసీలు చేసేది రాజకీయ యుద్ధం కాదు %-% సామాజిక యుద్ధం". ఇది ఐక్యతతో, అవగాహనతో మాత్రమే గెలవాలి.. భారతదేశంలో అతిపెద్ద సామాజిక వర్గం అయిన బీసీలు సుదీర్ఘకాలంగా సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వంచించబడ్డారు. వారి కోసం అనేక పోరాటాలు జరిగాయి. రిజర్వేషన్లు సాధించబడ్డాయి.. అయినా న్యాయం మాత్రం మట్టిలో కలిసినట్టే కనబడుతోంది. ఈ దురవస్థకు బాధ్యులెవరు? ప్రభుత్వమా? నాయకులా? లేక స్వయంగా బీసీ ప్రజలేనా?

### వందలాది కులాలున్నా.. ఒక్కటి కాలేక

స్వాతంత్ర్యానికి పూర్వ కాలంలో బీసీలను "శూద్రులు"గా తక్కువగా చూసేవారు.. వీరిని విద్య, పదవులు, సామాజిక హక్కుల నుంచి పూర్తిగా తొలగించారు.. పూలే, పెరియార్, నారాయణగురు వంటి మహానుభావులు ఈ వర్గానికి గొంతుగా నిలిచారు.. శతాబ్దాలుగా పేదరికం, విద్యాహీనత బీసీలను అణచివేసింది. ఈ సమూహం అత్యంత శ్రమ జీవులున్న, నైతికతలున్న సమూహం. కానీ అదే అమాయకత్వం కారణంగా ఇతర వర్గాల వారు వీరిని రాజకీయంగా వాడుకుంటున్నారు.. వీరు ఓటు వేయడంలో అత్యంత శ్రద్ధ చూపే వర్గం. కానీ తాము ఓటు వేసిన నాయకుడిని తిరిగి ప్రశ్నించరు.. దీంతో వారే చివరి వరకూ మోసపోతున్నారు.. సామాజికంగా బీసీలలో వందలాది కులాలున్నా "ఒక్కటిగా నిలబడలేని పరిస్థితి". శక్తి ఉన్నా విలువ లేదన్న తప్పుడు భావన వల్ల ఈ కులాల్లో నాయకత్వం తక్కువైంది. ఇక ఒక పార్టీ అధికారంలోకి రావడానికి బీసీల ఓటు అవసరం. కానీ వారికే పదవులు ఇవ్వరు.. ఇది నీతి లేని వ్యవస్థకు నిదర్శనం.

### బలవన్మరణాలను నియంత్రించండి! బీసీ సంఘాల ఆవిర్భావం ..

1970ల తర్వాత దేశమంతటా వివిధ బీసీ సంఘాలు మొదలయ్యాయి.. ఇవి మొదట "బీసీల హక్కుల కోసం" పనిచేశాయి. కానీ క్రమంగా ఈ సంఘాలు రాజకీయ ఆశలకోసం పని చేయడం మొదలుపెట్టాయి.. సంఘాలను నడిపే నాయకులు తాము రాజకీయంగా లబ్ధి పొందడమే కాకుండా, బీసీ సమాజాన్ని చీల్చి వాడుకోవడం మొదలు పెట్టారు. ఒకే బీసీ వర్గానికి చెందిన వారే ఒకరినొకరు దెబ్బతీయడం ప్రారంభించారు.. రాజకీయ పార్టీలలో పదవుల కోసం పోటీలు, పరస్పర ఆరోపణలు పెరిగాయి. అశ్రద్ధ, అవగాహన లోపం, సామాన్య బీసీ ప్రజలకు తాము అన్యాయానికి గురవుతున్నామన్న అవగాహన లేదు.. నాయకులను ప్రశ్నించని ధోరణి, "మనవాడు కదా" అనే భ్రమతో, నాయకత్వంలో ఉన్న వారిని ప్రశ్నించకుండా గుడ్డిగా అనుసరించారు. దీంతో ఓటు రాజకీయాల్లో బలిగావడం, నాయకులు పార్టీ మారినా, అధికారం కోసం బీసీలను ఉపయోగించుకున్నా, బీసీ ప్రజలు ఒక్క ప్రశ్న కూడా వేయలేదు.. నిజానికి బీసీలు అమాయకులు కాదు.. వారిని సమర్థవంతులుగా మలిచే అవకాశాన్ని ఇవ్వని వ్యవస్థే అసలు దోషి.

**న్యాయానికే కాదు.. ఆయువుకూ కులముంది!**

**గణాంకాలు చెబుతున్న సత్యం !**

జనాభాలో బీసీ శాతం 52% ఉన్నప్పటికీ కేంద్ర మంత్రిత్వ శాఖల్లో 5% మాత్రమే ఉన్నారు.. ఇక రాష్ట్ర ముఖ్యమంత్రుల్లో కేవలం 12 మంది బీసీలు పనిచేశారు. పార్లమెంట్ ఎంపీలు (2024 వరకు) 30 మంది. ప్రొఫెసర్లు 4%, ఈ గణాంకాల నుంచి చూస్తే బీసీలు అధిక సంఖ్యలో ఉన్నా, ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉందనే విషయం అర్థమవుతుంది. బీసీల విభజనలో రాజకీయ పార్టీలు తమ అవసరాలకు అనుగు ణంగా నాయకులను మార్చుకుంటున్నాయి. ఒక బీసీ వర్గాన్ని ఇంకొకదాని మీద..

# సరిహద్దులో భారత్?కు ముగ్గురు శత్రువులు

మొదటి పేజి తరువాయి

ఇండస్ట్రీ (ఫిక్కీ - ఆధ్వర్యంలో 'న్యూ ఏజ్ మిలిటరీ టెక్నాలజీస్' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో రాహుల్ ఆర్.సింగ్ ప్రసంగించారు. పాక్ వినియోగిస్తున్న సైనిక ఉత్పత్తుల్లో 81 శాతం చైనావే అని రాహుల్ ఆర్.సింగ్ అన్నారు. భారత్‌తో సైనిక ఘర్షణ జరిగినప్పుడల్లా పాక్‌కు చైనా నుంచి అన్ని రకాల సాయం, సైనిక టెక్నాలజీ అందుతోందన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ అలాగే జరిగిందని ఆయన గుర్తుచేశారు. ఓ వైపు భారత్, పాక్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ)లు చర్చలు జరుపుతుంటే, మరోవైపు భారత్ క్షిపణులు ప్రయోగిస్తున్న లొకేషన్ల సమాచారం చైనా నుంచి పాక్‌కు చేరిందన్నారు.

### చైనాకు లైవ్ ల్యాబ్‌లా మారిన పాక్

చైనా తయారు చేస్తున్న కొత్తకొత్త ఆయుధాలు, నిఘా వ్యవస్థలకు లైవ్ ల్యాబ్‌లాగా పాక్ మారిందని రాహుల్ ఆర్.సింగ్ చెప్పారు. తమ ఆయుధాలను పాక్ గడ్డపై చైనా టెస్ట్ చేయిస్తోందని, ఇతర దేశాల ఆయుధాలతో పోల్చి చూసుకుంటోందని తెలిపారు. ఇటీవలే భారత్‌తో సైనిక ఘర్షణ వేళ తుర్కియే (టర్కీ) నుంచి కూడా పాక్‌కు కీలకమైన సైనిక సహాయం లభించిందని ఆయన పేర్కొన్నారు. యుద్ధాన్ని



మొదలుపెట్టడం సులభమేనని, కానీ దాన్ని కంట్రోల్ చేయడం మాత్రం కష్టతరమైన అంశమని రాహుల్ ఆర్.సింగ్ వ్యాఖ్యానించారు. భారత్ - పాక్ యుద్ధాన్ని ఆపేందుకు చాలాపెద్ద మాస్టర్ స్ట్రోక్‌లా డీజీఎంఓల స్థాయి చర్చలు పనిచేశాయన్నారు.

### 'ఆపరేషన్ సిందూర్' నేర్పిన పాఠాలు

ఆపరేషన్ సిందూర్ నుంచి కొన్ని పాఠాలను నేర్చుకోవాల్సిన అవసరం ఉందని డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ రాహుల్ ఆర్.సింగ్ అన్నారు. ఆపరేషన్ వేళ దేశ అత్యున్నత నాయకత్వం నుంచి స్పష్టమైన, వ్యూహాత్మక సందేశం అందరికీ అందిందని ఆయన చెప్పారు. కొన్నేళ్ల క్రితం వరకు ఉగ్రదాడులు జరిగితే భారత్ ఓర్చుకునేదని, ఇప్పుడు ఎప్పటికప్పుడు బలమైన సమాధానాన్ని ఇస్తోందన్నారు. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీరు (పీఓకే)లలోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ అత్యంత కచ్చితత్వంతో దాడి చేసిందని తెలిపారు. ఈ ఆపరేషన్ కోసం మొత్తం 21 శత్రు టార్గెట్లను ఎంపిక చేయగా, వాటిలో 9 టార్గెట్లను అప్పటికప్పుడు ఫైనలైజ్ చేసి దాడులు మొదలుపెట్టామన్నారు. శత్రు టార్గెట్ల ఎంపిక, దాడి ఒకేరోజు జరిగాయని రాహుల్ ఆర్.సింగ్ చెప్పారు. భారత్‌లో మరింత విస్తారంగా గగనతల రక్షణ వ్యవస్థలను మోహరించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఈసారి ఆపరేషన్ సిందూర్ వేళ భారీ జనాభా ఉండే ప్రాంతాల్లో గగనతల రక్షణ వ్యవస్థలను అంతగా మోహరించలేకపోయామని, మరోసారి ఇలాంటి అంశంలో మనం సన్నద్ధంగా ఉండాలన్నారు.

100 మందికిపైగా ముష్కరులు హతం

ఏప్రిల్ 22న జమ్మూకశ్మీరులోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది భారతీయ టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో భారత్, పాక్ మధ్య సైనిక ఉద్రిక్తతలు పెరిగాయి. మే 7న ఆపరేషన్ సిందూర్‌ను భారత్ మొదలుపెట్టింది. ఇందులో భాగంగా పాక్, పీఓకేలలోని 9 ఉగ్రవాద శిబిరాలపై భారత్ దాడులు చేసింది. దీంతో జైషే మహ్మద్, లష్కరే తైబా, హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థలకు చెందిన 100 మందికిపైగా ముష్కరులు హతమయ్యారు.

# మోదీయే నాకు స్ఫూర్తి... ఐటీ దిగ్గజ సంస్థలకు బంపర్ ఆఫర్

మొదటి పేజి తరువాయి

లీజుపై 21.31 ఎకరాల భూమిని కేటాయించామని తెలిపారు. ఈ సంస్థ విశాఖపట్నంలో రూ. 1,582.98 కోట్ల పెట్టుబడితో క్యాంపస్ ఏర్పాటు చేసి, 8,000 ఉద్యోగాలు కల్పించనుంది. అదేవిధంగా, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)కు కేవలం 99 పైసలకే 21.16 ఎకరాలు కేటాయించగా, ఆ సంస్థ రూ. 1,370 కోట్ల పెట్టుబడితో 12,000 ఉద్యోగాలు సృష్టించనుందని వివరించారు. ప్రపంచంలోని టాప్ 100 ఐటీ కంపెనీలకు సైతం ఈ ఆఫర్ వర్తిస్తుందని, ఇది రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

### మూడు రాజధానులపై స్పష్టత

గత ప్రభుత్వం ప్రతిపాదించిన మూడు రాజధానుల ప్రణాళికపై మంత్రి లోకేశ్ స్పష్టత ఇచ్చారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు మూడు రాజధానుల విధానానికి వ్యతిరేకమని ఆయన అన్నారు. ముఖ్యంగా విశాఖపట్నం ప్రాంతంలో వైఎస్సార్సీపీ ఒక్క సీటు కూడా గెలవకపోవడమే ఇందుకు నిదర్శనమని, ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. విశాఖను ఐటీ హబ్‌గా, గ్లోబల్ కెమికల్ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దడంతో పాటు, కొత్త



విమానాశ్రయం, దేశంలోనే అతిపెద్ద ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

### పొరుగు రాష్ట్రాలతో సఖ్యతకే ప్రాధాన్యం

తెలంగాణతో నీటి వివాదాలపైనా లోకేశ్ మాట్లాడారు. తమ ప్రభుత్వం తెలంగాణ నుంచి ఏదీ దొంగిలించడానికి రాలేదని, రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అని స్పష్టం చేశారు. నీటి వృథాను అరికట్టి, ప్రతి చుక్కను సద్వినియోగం చేసుకునేలా ప్రాజెక్టులు నిర్మించడం ముఖ్యమని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏపీకి ఎలాంటి అభ్యంతరం లేదని పునరుద్ఘాటించారు.

### 'రెడ్ బుక్'.. దోషులపై కఠిన చర్యలు

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై తన వద్ద ఉన్న 'రెడ్ బుక్' గురించి లోకేశ్ ప్రస్తావించారు. చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులను ఇప్పటికే సస్పెండ్ చేశామని, దోషులు ఎవరైనా చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సిందేనని హెచ్చరించారు. కాకినాడ పోర్టు వంటి ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకోవడం, భూకబ్జాలు వంటి ఉదంతాలను ఆయన ఉదహరించారు. తమ పార్టీ ఎన్నడూ వ్యక్తిగత దూషణలకు పాల్పడలేదని, కానీ జగన్ రెడ్డి మాత్రం హింసను ప్రోత్సహించారని ఆరోపించారు. అందుకే ప్రజలు 2024 ఎన్నికల్లో తమకు 94 శాతం సీట్లు ఇచ్చి, జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా చేశారని లోకేశ్ వ్యాఖ్యానించారు.

# మూడు రంగుల జెండా పట్టి 4 కోట్ల మందిని చైతన్య పరిచాం

మొదటి పేజి తరువాయి

### ఆసుపత్రి నుంచే కేసీఆర్ చిట్ చాట్.. పార్టీ నేతల నుండి ఫీడ్ బ్యాక్

గత ప్రభుత్వ నాయకులు రైతులు వరి వేస్తే ఉరి వేసుకోవాలని బెదిరించారని, తాము మాత్రం వరి పండించిన రైతులకు బోనస్ లు ఇచ్చి, రైతే రాజు అనే మాటను నిజం చేస్తున్నామని అన్నారు. ఆనాడు ఇందిరమ్మ పేదలను దృష్టిలో ఉంచుకొని ఇళ్ళు, భూములు ఇచ్చిందని.. ప్రతి పేదవాని ఇంట్లో ఏదో రకంగా ఇందిరమ్మ పేరు వినిపిస్తూనే ఉందని తెలిపారు. అందుకే తాము ఎలాంటి పథకాలు మొదలు పెట్టినా ఇందిరమ్మ పేరు పెడతామని, పేదవాళ్ళ కడుపు నింపే అన్నపూర్ణ క్యాంటీన్లకు ఇందిరమ్మ పేరు పెడితే ప్రతిపక్షాలు నానా యాగీ చేస్తున్నాయని మండిపడ్డారు. ఇందిరమ్మ వలెనే, ఆడపడుచులను తాము గౌరవిస్తామని.. అన్ని పథకాలలో మహిళలకే పెద్ద పీట వేస్తామని అన్నారు.

### కేసీఆర్ ఆరోగ్యం పర్‌ఫెక్ట్.. ఇద్దరం కలిసి టిఫిన్ చేశాం: మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

మహాలక్ష్మీ పథకం, సోలార్ ప్లాంట్ల నిర్వహణ, ఇందిరా స్వయం సహాయక సంఘాలు ఇలా అన్నిట్లో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని.. రాష్ట్రంలో కోటిమంది మహిళల్ని కోటీశ్వరుల్ని చేస్తామని అన్నారు. తెలంగాణలో కులవృత్తుల పరంగా తెలంగాణ బిడ్డలు గొర్రెలు కాయమని, చేపలు పట్టుకోమని, చెప్పులు కుట్టుకోమని చెప్పి.. కేసీఆర్,



కేటీఆర్ మాత్రం రాజ్య పాలన చేసే కుర్చీలో కూర్చుంటామని కుతంత్రాలు చేశారని మండిపడ్డారు. కానీ తాము అధికారంలోకి రాగానే ఉద్యోగ నోటిఫికేషన్లు పూర్తి చేస్తూ ఏడాదిన్నరలోనే 60 వేల నియమకాలు ఇచ్చామని అన్నారు. ఒక్క ఏడాదిలోనే రాష్ట్రానికి రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని, ఈ పెట్టుబడుల ద్వారా యువతకు భారీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.

### తెలంగాణను కంటిరెప్పలా కాపాడేది బీఆర్ఎస్ మాత్రమే : హరీష్ రావు

140 కోట్ల జనాభా ఉన్న భారత దేశానికి ఒక్క గోల్డ్ మెడల్ కూడా రాకపోవడం ప్రపంచం ముందు సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తోందని.. కాని తెలంగాణలో నెలకొల్పబోయే స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా భారత దేశానికి భవిష్యత్తులో తెలంగాణ యువత బంగారు పథకాలు తెచ్చి చూపిస్తారని మోడీకి సవాల్ విసిరారు. ఇప్పటి వరకు అన్ని ఎన్నికల్లో కార్యకర్తలు తమను గెలిపించారని, ఇక వచ్చే స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలను, స్థానిక నాయకులను గెలిపించే బాధ్యత తనదే అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గాలు పెరగబోతున్నాయని.. 119గా ఉన్న సీట్లు 150కిపైగా అవుతాయని మిమ్మల్ని గెలిపించే బాధ్యత నాది అన్నారు. అలాగే మహిళలకు 50 శాతం రిజర్వేషన్ రాబోతోందని, తెలంగాణ అమ్మలు, అక్కలు అసెంబ్లీలో, పార్లమెంటులో భారీగా గెలుస్తారని తాము దగ్గర ఉండి గెలిపిస్తామని అన్నారు.

# వైఎస్సార్సీపీ ఎలా అధికారంలోకి వస్తుందో చూస్తాం

మొదటి పేజి తరువాయి

ధ్యాస కూడ గత పాలకులకు లేదని డిప్యూటీ సీఎం మండిపడ్డారు. స్వాతంత్ర్యం వచ్చాక తొలిసారిగా ప్రకాశం జిల్లాలో అతిపెద్ద తాగునీటి పథకమిదేనని స్పష్టం చేశారు. దాదాపు పది లక్షలకు పైచిలుకు జనాభాకు తాగునీటిని అందించబోతున్నామన్నారు. గత పాలకులకు మంచినీటిని అందించాలన్న ధ్యాస లేకుండా పోయిందని, లక్షల కోట్లు అప్పులు పెడితే వాటన్నింటినీ తట్టుకుని ఇవాళ ముందుకెళ్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ఎలాంటి మంచినీటి పథకం చేపట్టలేదన్నారు. ఎన్నికలకు ముందు శిలాఫలకాలు వేసేందుకే పరిమితమయ్యారని విమర్శించారు.

### 2029లో వైఎస్సార్సీపీ ఎలా అధికారంలోకి వస్తుందో చూస్తాం : పవన్ కల్యాణ్ (

జల్ జీవన్ మిషన్ పథకాన్ని ఆపేస్తున్నామని కేంద్రం చెప్పిందన్నారు. నీళ్లు ఇవ్వడం రాష్ట్రానికి సంబంధించిన అంశం కావున కేంద్రమంత్రి పాటిల్‌ను కలిసి అన్నీ విషయాలు వివరించానన్నారు. నీటి ఎద్దడి ప్రాంతాలకు రూ.84 వేల కోట్లు అవసరవుతాయని చెప్పామని తెలిపారు. నిధులు సద్వినియోగం కాలేదని, రద్దు చేయడానికి కేంద్రం నిర్ణయం తీసుకుందన్నారు. తాము, సీఎం చంద్రబాబు కేంద్రం పెద్దలను పలుమార్లు కలిస్తే ఈ పథకం కొనసాగిస్తున్నారని వెల్లడించారు. ఎన్డీయే కూటమిని గెలిపించాం కాబట్టి మా గొంతు గట్టిగా వినిపించామని అన్నారు. జల్ జీవన్ మిషన్ మొదటి విడత రూ.1,290 కోట్లతో శంకుస్థాపన చేసుకున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు.

### యువగళం పాదయాత్రపై పుస్తకం - లోకేశ్?ను ప్రశంసించిన పవన్ కల్యాణ్?

"పారిశ్రామికీకరణ జరిగితే యువత, ఆడపిల్లలకు ఉపాధి పెరుగుతుంది. పారిశ్రామికీకరణకు ముందు నీటి సదుపాయం మెండుగా ఉండాలి. పారిశ్రామిక అవసరాలకు కూడా నీటిని సరఫరా చేయగలిగితే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. వలసలు లేని



ప్రకాశం జిల్లాగా చూడాలని నేను కోరుకుంటున్నా. కూటమి ప్రభుత్వం వచ్చాక జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నాం. సకాలంలో నిధులు వస్తే 18 నెలల నుంచి 20 నెలల్లో ప్రాజెక్టు పూర్తి చేస్తాం. నేను ప్రత్యేకించి ఈ పథకాన్ని పర్యవేక్షిస్తా. లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం భూములు దోచుకోవాలనుకుంటే అంతే సంగతి. వైఎస్సార్సీపీ హయాంలో ఎక్కడ ఖాళీ భూములు కనబడితే వాటిని దోచేశారు. ఆక్రమణకు గురైన ఆలయాల భూములను తిరిగి వెనక్కి తీసుకునే ప్రక్రియ ప్రారంభించాం. దేవాలయ భూములకు రక్షణ కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంది"

# శ్రీసిటీని సందర్శించిన రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ.




శ్రీసిటీ **కదిలించే వార్త/ జులై 04:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ డాక్టర్ గెద్దం శేఖర్ బాబు శుక్రవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ ఆయనకు సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీ ఉన్నతాధికారులతో చర్చల అనంతరం ఆయన స్థానిక మొండెలెజ్, లావాజా, బ్లెండ్‌హబ్, టాటా ఫుడ్స్ తదితర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను సందర్శించి, ఆయా సంస్థల ప్రతినిధులతో సంభాషించారు.

# మత్తు పదార్థాల జోలికి విద్యార్థులు వెళ్లవద్దు

## డైరెక్టర్ కుమార్ స్వామి గుప్తా




వేంపల్లె **కదిలించే వార్త/ జులై 04:** భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల జోలికి విద్యార్థులు వెళ్లవద్దని ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా తెలిపారు. శుక్రవారం ఇడుపులపాయలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఎన్ ఎస్ఎస్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కుమార స్వామి గుప్తా మాట్లాడుతూ డ్రగ్స్ అనేవి నిదానంగా ప్రాణాలను హరించే మత్తు పదార్థాలు అన్నారు. మత్తు పదార్థాల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మత్తు పదార్థాలను పేరేపించే వ్యక్తుల నుండి విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను విద్యార్థులు వమ్ము చేయరాదని చెప్పారు. ఎటువంటి చెడు అలవాట్లుకు విద్యార్థులు బానిసలు కాకూడదని తెలిపారు. అనంతరం ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో విద్యార్థులు అందరూ సే నో టు డ్రగ్స్ - సే ఎస్ టు లైఫ్ అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి డాక్టర్ పెనుగొండ రవికుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ దీప్తీ, ఎన్ఎస్ఎస్ యూనిట్ 3-14 ప్రోగ్రాం అధికారులు జి. తిరుపతి రెడ్డి, అనిత, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్కూటి డిక్కిలో నుండి డబ్బులు అపహరణ



వేంపల్లె **కదిలించే వార్త/ జులై 04:**వేంపల్లెలోని పులివెందుల రోడ్డులో నిలిపి ఉన్న స్కూటి డిక్కిలో నుండి గుర్తు తెలియని వ్యక్తులు డబ్బులను అపహరణ చేసినట్లు బాధితుడు బి. బాస్కర్ రావు తెలిపారు. వేంపల్లెలోని కుప్పాలపల్లె రహదారిలో ఉన్న ఉర్దూ గురుకుల పాఠశాలలో పని చేస్తున్న బి. బాస్కర్ రావు అనే వ్యక్తి శుక్రవారం ఎస్ బిఐ బ్యాంకుకు వెళ్లి రూ 10 వేలు డబ్బులను డ్రా చేసి స్కూటిలోని డిక్కిలో పెట్టడం జరిగింది. అనంతరం బ్యాంకు నుండి పులివెందుల రోడ్డులోని ముత్తుట్ ఫైనాన్స్ కార్యాలయం వద్ద స్కూటి పెట్టి సూపర్ మార్కెట్ లోకి వెళ్లడం జరిగిందని బాధితుడు భాస్కరరావు తెలిపారు. సూపర్ మార్కెట్ లో నుండి బయటికి వచ్చి స్కూటిలోని డిక్కిలో పెట్టిన డబ్బులను చూసుకోగా డబ్బులు చోరికి గురి అయినట్లు తెలిసిందని బాధితుడు తెలిపారు. డబ్బులు చోరికి గురి కావడంతో బాధితుడు లబోదిబోమంటున్నారు.

# రాయలసీమ పార్టీ ప్లీనరీ సమావేశాలకు రాజకీయ ప్రముఖులు, ఎన్నారైలు అందరికీ ఆహ్వానం

## డాక్టర్. కుంచం



కడప **కదిలించే వార్త/ జులై 04:** ఈనెల 13వ తేదీన అనంతపురం జిల్లాలో జరుగు ప్రత్యేక రాయలసీమ సదన కోసం రాయలసీమ రాష్ట్ర సమితి ప్లీనరీ సమావేశాలు బహిరంగ సభ కు రాజకీయ ప్రముఖుల ఎన్నారైలు రాయలసీమ కర్ణాటక తమిళనాడు ప్రముఖులందరూ ఆహ్వానించిన కృషి మిత్ర సేవరత్న కళాబంధు ఇందిరాగాంధీ అవార్డు గ్రహీత రాయలసీమ రాష్ట్ర సమితి అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు, ప్రకాశం, ఏలూరు, క్రిష్ణగిరి, బళ్ళారి, రాయచూరు, చిత్రదుర్గ, కోలార్ తో కలిపి 12 జిల్లాలతో ప్రత్యేక రాయలసీమ ఏర్పాటు సాధనకై పోరాటం శ్రీకృష్ణదేవరాయ సభ ప్రాంగణం లో మేధావులు, విద్యావంతులు పోరాట సూర్యులైన సీమ బిడ్డలారా సీమ సాధన కోసం పిడికిలి బిగిద్దాం. తరతరాల రాయలసీమకు జరిగిన జరుగుతున్న అన్యాయ లను చాటేందుకు తరలి రండి, ఈ ప్లీనరీ సమావేశంలో సీమకు రావాల్సిన, కావలసిన అనేక విషయాలను చర్చించి సీమ సింహాలను నిద్రలేపి ఉప్పెన రూపంగా ఉద్యమాన్ని ముందుకు నడుపుతూ సీమ ప్రజాప్రతినిధులకు బుద్ధి చెప్పాల్సిన వేదిక ఈ రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ ప్లీనరీ సమావేశాలకు అందరూ హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు.

# ప్రయాణికులకు తాగునీటి కోసం గ్లాసులు వితరణ




వేంపల్లె **కదిలించే వార్త/ జులై 04:** వేంపల్లె ఆర్టీసి బస్టాండులో వేచి ఉంటున్న ప్రయాణికులకు తాగునీటి కోసం గ్లాసులను టిడిపి నాయకుడు అహమ్మద్ ఆలీ (సెట్) వితరణ చేశారు. వేంపల్లె ఆర్టీసి బస్టాండును తాగునీటికి సంబంధించిన నీటి కుళాయిలను అమర్చి తాగేందుకు గ్లాసులను ఏర్పాటు చేయలేదు. దీంతో ఆర్టీసీ బస్టాండ్ లోకి వచ్చే ప్రయాణికులు కుళాయి వద్ద చేతితో పట్టుకొని నీటిని తాగడం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో శుక్రవారం టిడిపి నాయకుడు అహమ్మద్ ఆలీ తాగునీటి కుళాయిల వద్ద గ్లాసులను ఏర్పాటు చేసి ప్రయాణికులు ఇబ్బందులు తొలగించారు. తాగునీటి వద్ద కుళాయిలు వద్ద గ్లాసులు ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

# 128వ అల్లూరి సీతారామరాజు జయంతి, 92వ కోనిజేటి రోశయ్య జయంతిని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు



కడప **కదిలించే వార్త/ జులై 04:** భారత స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ అల్లూరి సీతారామరాజు 128వ జయంతి మరియు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కోనిజేటి రోశయ్య 92వ జయంతిని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం, కడపలో శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్ మరియు కదిరి ప్రసాద్ గౌడ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సిరాజుద్దీన్ , కదిరి ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి ఎదిరించిన వీర విప్లవకారుడిగా చరిత్రలో నిలిచారన్నారు. అలాగే కోనిజేటి రోశయ్య మాజీ గవర్నర్, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పి.సి.సి. మాజీ అధ్యక్షులు, 16 సార్లు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన అపర మేధావి, రాజకీయ దురంధరుడు, నిస్వార్ధ రాజకీయ నాయకుడిగా, నియమిత విధానాలతో పాలన కొనసాగించిన నిపుణుడిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మామిళ్ళ నరసింహులు, షేక్ నీలం, కమాల్ భాష, మామిళ్ళ బాబు, మయాన రహమతుల్లా ఖాన్, మహమ్మద్ యూసుఫ్, జహూర్ అహ్మద్, నాసిర్ ఖాన్, అబిద్ ఖాన్, హమీద్, షామీర్ హుస్సేన్, బద్రుద్దీన్ ఖాన్ ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహానాయకాల జీవిత స్ఫూర్తిని యువత అనుసరించాలని వారందరూ పిలుపునిచ్చారు.

# కడప ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి అక్రమాలపై విచారణ జరపాలి:

## ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్.




కడప **కదిలించే వార్త/ జులై 04:** ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కడప ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి పై రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఓం శాంతి నగర్ లోని ఏ.ఐ.ఎస్.బి జిల్లా కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ కడప ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పోరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలకు ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకపోయినప్పటికీ విచ్చల విడిగా అనుమతులు ఇస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. కడప, బద్వేలు, మైదుకూరు నియోజవర్గాలలో నూతనంగా ఏర్పాటు చేసుకుంటున్న పాఠశాలలకు అనుమతి కోరుతూ విద్యాశాఖకు దరఖాస్తు చేసుకుంటే ఆ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు సైతం పాటించకుండా నిబంధనలకు విరుద్ధంగా ఉన్నప్పటికీ ఉప విద్యాశాఖ అధికారి మాత్రం అవేమీ తమకు పట్టవు అన్నట్లు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పాఠశాలలకు సైతం అనుమతులు మంజూరు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు అని వారు తెలిపారు. కడప నగరంలోని బిల్టప్ సర్కిల్ వద్ద గల స్ప్రౌట్ వ్యాలీ పాఠశాలనూ ఒక కళ్యాణ మండపంలో ఎలాంటి మౌలిక సదుపాయాలు లు లేకపోయినా ఉప విద్యాశాఖ అధికారి మాత్రం ఆ పాఠశాలకు అనుమతులు మంజూరు చేయడం దారుణం అన్నారు. అంతే కాకుండా వీరపునాయునిపల్లె లో రవీంద్ర స్కూల్ కు అనుమతి ఇవ్వడం కుదరదు అని ప్రొద్దుటూరు ఉప విద్యాశాఖ అధికారి రిపోర్ట్ ఇస్తే కడప ఉప విధ్యాశాఖ అధికారి మాత్రం అందుకు భిన్నంగా రవీంద్ర స్కూల్ కి 30 అడుగుల దూరంలో ఒకవైపు ఎయిడెడ్ పాఠశాలల మరోవైపు ప్రైవేట్ పాఠశాల ఉన్నప్పటికీ నిబందనలకు విరుద్ధంగా రాజగోపాల్ రెడ్డి ఎలాంటి అభ్యంతరాలు తెలుపకుండా అనుమతులు ఇవ్వడం దారుణమన్నారు. అంతే కాకుండా కమలాపురంలోని స్వామి వివేకానంద పాఠశాల అనుమతులు రద్దు చేసినప్పటికీ తిరిగి పాఠశాల యాజమాన్యం యధావిధిగా పాఠశాలను కొనసాగిస్తున్నా కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పాఠశాలలకు ఆటస్థలం లేకపోయినా, రేకుల షేడ్డులలో తరగతులు నిర్వహిస్తున్న కూడా విచ్చల విడిగా అనుమతులు ఇస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు వారు తెలిపారు. అంతేకాకుండా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతూ, అధిక ఫీజులు వసూలు చేస్తున్నా కూడా ఎలాంటి చర్యలు తీసుకోకుండా వాటికి కొమ్ముకాస్తు అక్రమాలకు పాల్పడుతున్నారు. అని వారు అన్నారు. కడప జిల్లా విద్యాశాఖ లో అవినీతి తిమింగలం ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి అని వారు తెలిపారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని కడప ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి అవినీతి అక్రమాలపై విచారణ జరపాలి వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి అవినీతిపై ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి నాయకులు మనోజ్, సూహేశ్ లు పాల్గొన్నారు.

# అధికారులు గుర్తింపు రద్దు చేసినప్పటికీ పాఠశాల నిర్వహిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి:

## విద్యార్థి సంఘాలు




కడప **కదిలించే వార్త/ జులై 04:** పదో తరగతి మాస్ కాఫీ అంశంలో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొన్న కమలాపురంలోని స్వామి వివేకానంద పాఠశాల కరస్పాండ్ లు ఉండడంతో ఆ పాఠశాల యొక్క గుర్తింపును రద్దు చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రకటించడం జరిగిందని, అయినా కూడా అధికారుల ఆదేశాలను ప్రభుత్వ నిబంధన ఉల్లంఘిస్తూ పాఠశాల నిర్వహించడం విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేయడమే అని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్ లు పేర్కొన్నారు.గుర్తింపు రోజు చేసిన తరగతులు నిర్వహిస్తున్న స్వామి వివేకానంద పాఠశాల యాజమాన్యం పై క్రిములు కేసు నమోదు చేయాలని కోరుతూ శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి డివో సంసుద్దిన్ గారికి ఏ. ఐ. యస్. బి, పి. యస్ యూ విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 25 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో మాస్కాపింగ్ పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న స్వామి వివేకానంద యాజమాన్యం ఉండడంతో ఆ పాఠశాలలో గుర్తింపును రద్దు చేస్తున్నట్టు జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రకటించడం జరిగిందని, 2025 26 విద్యా సంవత్సరానికి సంబంధించిన అనుమతులు కూడా లేవని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలంటూ ప్రకటనలు కూడా ఇవ్వడం జరిగిందని, విద్యాశాఖ అధికారులు ఆదేశాలను పట్టించుకోకుండా తల్లిదండ్రులను విద్యార్థులను మోసం చేస్తూ యధాతధిగా అదే పాఠశాలలో తరగతులు నిర్వహించడం ఏమిటని వారి ప్రశ్నించారు. మండల విద్యాశాఖ అధికారి వెళ్లి సంబంధిత స్కూలు రికార్డ్స్ స్వాధీనం చేసుకుని వచ్చినప్పటికీ తమకు గుర్తింపు ఉన్నట్లు తల్లిదండ్రులను మభ్యపెడుతూ అడ్మిషన్లు కొనసాగిస్తూ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారులు తరగతులు నిర్వహిస్తున్న స్వామి వివేకానంద పాఠశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేసి పాఠశాలను సీజ్ చేసి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని, స్వామి వివేకానంద పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారికి న్యాయం చేయాలని లేకుంటే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనకు శ్రీకారం చూద్దామని సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా కన్వీనర్ రాజేంద్రప్రసాద్, ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి గోపి, అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా నాయకులు మనోజ్, సుహేష్ తదితరులు పాల్గొన్నారు.

# షా సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ అండ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా డాక్టర్ ఎస్ ఎం డి తాహిర్




కడప **కదిలించే వార్త/ జులై 04:** కడప నగరంలోని మార్కస్ మజీద్ దగ్గర ఉన్న షా సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ అండ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యాలయం నందు ఆ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ అలిషేర్ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర మరియు జిల్లా కమిటీ లను ఎన్నుకున్నారు.గత 16 సంవత్సరాలు నుంచి బడుగు మరియు బలహీన వర్గాలకు సామజిక సేవలను అందిస్తు సామజిక సేవల లో జిల్లా మరియు రాష్ట్రస్థాయి లో మంచి గుర్తింపు పొందిన జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎం డి తాహిర్ ను షా సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ అండ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వారు రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్నుకున్నారు. తాహిర్ మాట్లాడుతూ కౌన్సిల్ లో తనకు స్థానం కల్పించిన కౌన్సిల్ జాతీయ చైర్మన్ షా మొహమ్మద్,కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ అలీ షేర్ లకు ధన్యవాదాలు తెలిపారు. తనకు ఇచ్చిన స్థానంను తప్పకుండా న్యాయం చేస్తానన్నారు. మనం పుట్టిన నుంచి మనం మరణించే దాక మనకు హక్కులు ఉంటాయని అవి ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన బాధ్యత మన మీద ఉంది అన్నారు. మానవ హక్కుల పరిరక్షణే తమ ధ్యేయమని,ప్రతి ఒక్కరు మానవ హక్కుల రక్షణ చట్టాల గురించి తెలుసుకోవాలని ప్రజలకు ఏ కష్టం వచ్చిన తమ కౌన్సిల్ కార్యాలయానికి రావచ్చు అన్నారు. ఈ కార్యక్రమం లో కౌన్సిల్ కడప జిల్లా అధ్యక్షులు షాబుద్దీన్,కౌన్సిల్ రాష్ట్ర సలహాదారులు బషీర్ బుఖరి,కౌన్సిల్ జిల్లా లీగల్ అడ్వైసర్ అలీమ్ అసద్,కౌన్సిల్ ప్రతినిధులు రియాజ్, జమీర్, రెడ్డి, అనూష,లక్ష్మి దేవి, సరస్వతి, గౌస్,సమీర్ అహ్మద్ తదితరులు పాల్గున్నారు.

# అల్లూరి సీతారామ రాజు జయంతి" కార్యక్రమం



పులివెందుల **కదిలించే వార్త/ జులై 04:** పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "అల్లూరి సీతారామ రాజు జయంతి" కార్యక్రమం శుక్రవారం జులై 4 న జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు 'అల్లూరి సీతారామ రాజు' చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ మాట్లాడుతూ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఆయుధం పట్టి తిరుగుబాటు చేసిన ధైర్యశాలి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని తెలిపి, ఆరోజుల్లో ఏజన్సీ ప్రాంతంలోని ప్రజలు బ్రిటిష్ పాలకుల చేతిలో అనేక దురాగతాలకు, దోపిడీలకు, అన్యాయాలకు గురయ్యేవారు. మన్యంలో గిరిజనుల జీవితం దుర్భరంగా ఉండేది. దోపిడీని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి అల్లూరి సీతారామరాజు పోరాడారని పేర్కొన్నారు. అల్లూరి సీతారామ రాజు స్వాతంత్రం కోసం చేసిన పోరాటపటిమ గురించి తన ప్రసంగం ద్వారా వివరంగా అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ చెప్పారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామ రాజు జీవిత చరిత్ర గురించి కళాశాల విద్యార్థులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, కళాశాల స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ కీర్తి రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ జయమ్మ, ఇంజినీర్ శ్రీకాంత్, డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకీర్ భాషా, కుమారి మాధవి, కె. సుబ్బారెడ్డి, ఎన్. వి. సుబ్బారెడ్డి, పి.డి డాక్టర్ రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# లింగ వివక్షత నిర్మూలన అవగాహన కార్యక్రమం




తొండూరు **కదిలించే వార్త/ జులై 04:** తొండూరు మండలం లోని డాక్టర్ అంబేద్కర్ గురుకులం విద్యా సంస్థ యందు ప్రిన్సిపల్ ఉషారాణి అద్వర్యంలో నిర్వహించిన లింగ వివక్షత నిర్మూలన అవగాహన కార్యక్రమం నకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయం నుండి జిల్లా ఉప మాస్ మీడియా అధికారిని శ్రీమతి దేవిరెడ్డి రమణమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6 సంవత్సరాల వయస్సు కల్గిన పిల్లలలో జిల్లాలో ఆడపిల్లల శాతం తక్కువగా ఉందని ,ఇది సమాజ జాడ్యమనీ,సమాజంలో అసమానతలకు కారణబూతమని, అసాంఘిక కార్యక్రమాలకు ప్రేరణ అని తెలిపారు, బ్రూన హత్య%శ్రీ%లు చట్ట రీత్యా నేరమని ఇటువంటి ఆకృత్యాలకు పాల్పడినవారికి గర్భస్త పూర్వ.గర్భస్త లింగ నిర్ధారణ ప్రక్రియ వ్యతిరేక చట్టం 1994 ప్రకారం శిక్షార్హులు,మొదటిగా బ్రూన హత్యల కు పాల్పడిన సంస్థలు, వైద్యులు,ప్రోత్సహించిన వారికి మొదటిసారి పది వేల రూపాయల జరిమాన 3సంవత్సరాల జైలు శిక్ష,రెండవసారి అదే తప్పు చేసిన వారికి 5సంవత్సరాల జైలు శిక్ష,50వేల రూపాయల జరిమాన విధించబడును, బ్రూన హత్య చెందిన వైద్యుడికి జీవితకాలం వైద్య పట్టా రద్దు చేయ బడునని తెలిపారు. కావున విద్యార్థినులు పై చట్టం గురించి తెలుసుకోవడమే కాకుండా ఇతరులకు తెలియ చెలియ చేయాలని ,ఆడ పిల్లల యొక్క ఆవశ్యకతను గురించి తెలియ చేయాలని కోరారు. ఈ సమావేశం లో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లయ్య, ఉపాధ్యాయునిలు,ఆరోగ్య కార్యకర్తలు సుజాత,మంజుల ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



# పేద విద్యార్థులకు విద్యా వైద్యం దూరం చేసిన కూటమి ప్రభుత్వం

## వైఎస్ఆర్సిపి యువ నాయకులు



పులివెందుల **కదిలించే వార్త/ జులై 04:** పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేసే ఈ కూటమి ప్రభుత్వం కుట్రలు కుతంత్రాలకు తక్షణమే స్వస్తి పలకాలని వైఎస్ఆర్సిపి యువ నాయకులు సాయి దత్త,రామ్ లక్ష్మణ్ రెడ్డి డిమాండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు పులివెందుల నియోజకవర్గం లో ఉన్నటువంటి మెడికల్ కాలేజీని విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు పసుపులేటి సాయి దత్త మరియు విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి , నియోజకవర్గ యూత్ ఇన్చార్జి రామ్ లక్ష్మణ్ రెడ్డి మరియు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సందీప్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి నిలవర్ధన్ రెడ్డి మరియు విద్యార్థి విభాగం కడప నగర అధ్యక్షులు శివారెడ్డి మరియు కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి ల ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ని సందర్శించి విద్యార్థులకు జరుగుతున్న అన్యాయం ని మీడియా కి వివరించడం జరిగింది... 40 సంవత్సరాలు ఇండస్ట్రీ కదా అందుకే పీపీపీ అని కొత్త పాట పడటం ప్రారంభించారు.పీపీపీ విధనం అమలు చేయడం వలన కొన్ని వందల మంది మెరిట్ విద్యార్థులు ఎం బి బి ఎస్ కి దూరంగావుతారు.కూటమి ప్రభుత్వం లో కీలక నేత గా ఉన్నటువంటి మన విద్యాశాఖ మంత్రి లోకేష్ 100% ప్రభుత్వ కళాశాలలుగా కొనసాగిస్తా అని విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది. కూటమి ప్రభుత్వం నారాయణ మెడికల్ కాలేజీ వంటి ప్రవేట్ సంస్థలకు దోచి పెట్టడానికి ఈ పీపీపీ విధానాన్ని తీసుకొని వచ్చారు అని అందరికి తెలుసు అదే విధంగా ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినా మాకు మెడికల్ సీట్లు కావాలి అని అడుగుతుంది కాని కూటమి ప్రభుత్వం మాత్రం దయచేసి మాకు సీట్ లు వద్దు అని కేంద్రం కి లేక రాసిన ఘనత కూటమి ప్రభుత్వం కి దక్కుతుంది ఇంతటి సిగ్గు చేటు ఇంకొకటి ఉంటుందా అని మేము అడుగుతున్నాం పేద విద్యార్థులకు విద్య ను దూరం చేస్తే మాత్రం మేము చూస్తూ ఊరుకోము కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ము కాయడం మానుకోవాలి అని వైస్సార్సీపీ విద్యార్థి విభాగం నుండి మేము డిమాండ్ చేస్తున్నాము కార్యక్రమం లో పాల్గొన్న కడప నగర ఉపాఅధ్యక్షులు జబ్బార్,విష్ణు,శ్రీకాంత్,రవి, శేఖర్ , పవన్,ఉపేంద్ర,నజీర్,నీకు ్,మహేష్,చిన్న,తేజ,అప్పాస్వామి తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు

## కొణిజేటి రోశయ్య ఆర్థిక సంస్కరణలు చిరస్మరణీయం.

## తెలంగాణ రాష్ట్ర అవోపా కార్యదర్శి పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు




పరకాల**కదిలించే వార్త/ జులై 04:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కేరళ రాష్ట్ర గవర్నర్ గా పని చేసి ఇటీవలే పరమపదించిన కొణిజేటి రోశయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా పరకాల అవోపా అధ్యక్షుడు ఎల్లంకి బిక్షపతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అవోపా కార్యదర్శి పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రోశయ్య చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ రోశయ్య ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఏకైక వ్యక్తి అని తమ ఆర్థిక సంస్కరణల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి లోటు లేకుండా ప్రజలకు సుపరి పాలన అందించారని వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ నాగబండి విద్యాసాగర్ మాట్లాడుతూ రోశయ్య స్థానం మరొకరితో భర్తీ చేయలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు సి.హెచ్ శైలశ్రీ, ఏపీఓ ఇందిర, కార్యాలయ సిబ్బంది, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సూర్యదేవర సదానందం, ఫెర్టిలైజర్ షాప్స్ అధ్యక్షుడు గందె వెంకటేశ్వర్లు, వాసవి మాత ఆలయ కమిటీ అధ్యక్షుడు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిన్నాల గోనాథ్, దేవా సతీష్, ఎర్రం జగదీశ్వర్లు, కొడకండ్ల మనోహర్ వైశ్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా రివ్యూ సమావేశం



పులివెందుల **కదిలించే వార్త/ జులై 04:** ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా పులివెందుల నియోజకవర్గ అన్ని విభాగాల అధికారులతో రివ్యూ మీటింగ్ పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పులివెందుల ఆర్ డి ఓ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ పి డి రాజ్యలక్ష్మి తో కలిసి పులివెందుల నియోజకవర్గంలో అన్ని విభాగాల అధికారులతో కలిసి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 మోడల్ గురించి అలాగే పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చించారు. నియోజకవర్గంలోని ప్రజలు తమ సమస్యలను బిటెక్ రవి నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ మరియు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటిఇంటికీ ప్రచారంలో ప్రజలు తమ సమస్యలను బీటెక్ రవి విన్నవించారు.వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనేపరిష్కరించారు.మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి సుపరిపాలన కూటమితోనే సాధ్యం

## ఇచ్చిన హామీలు సమర్థవంతంగా అమలు



పులివెందుల **కదిలించే వార్త/ జులై 04:** రాష్ట్రంలో ఇంటింటికి సుపరిపాలన అందించాలంటే కూటమి ప్రభుత్వముతోనే సాధ్యమవుతుందని, ఇచ్చిన హామీలను సమర్థవంతంగా అమలు చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్కరూ ఆహ్వానిస్తున్నారని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం సుపరిపాలనలో తొలిఅడుగు – ఇంటింటికి కూటమి ప్రభుత్వం " అనే కార్యక్రమం ద్వారా పులివెందుల మున్సిపాలిటీ అహోబిలాపురంలోని స్థానిక ప్రజలను నేరుగా కలుసుకుని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజలకు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి తెలియజేశారు. ఈ సందర్భంగా బీటెక్ రవి ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అద్భుతంగా చేరువయ్యాయి. ఇచ్చిన హామీలను సమర్థవంతంగా అమలు చేస్తున్న సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పట్ల ప్రజలు కృతజ్ఞతా భావంతో ఉన్నారు. కూటమి ప్రభుత్వాన్ని ఆదరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ప్రాణానికి ఖరీదు రూ. 3 లక్షలా..

## వైద్యం వికటించి వ్యక్తి మృతి

### ఆస్పత్రి వద్ద బంధువుల ఆందోళన



పులివెందుల అర్బన్: **కదిలించే వార్త/ జులై 04:** పులివెందుల లోని శ్రీనివాస హాస్పిటల్ నందు వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందాడు బంధువులు ఆందోళన చేయడంతో ప్రాణానికి మూడు లక్షలు ఇచ్చి పెద్ద మనుషులు పంచాయతీ చేసిన వైనం పులివెందుల చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై ప్రైవేట్ ఆసుపత్రికి వస్తే వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందినట్టు బంధువులు ఆరోపించారు. .గురువారం సాయంత్రం తొండూరు మండలం సైదాపురం గ్రామానికి చెందిన సందడి లక్ష్మీనారాయణ రెడ్డి, అనిల్ కుమార్ తో కలిసి ద్విచక్ర వాహనం లో పులివెందులకు వస్తుండగా మార్గమధ్యంలో బైకు అదుపుతప్పి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో లక్ష్మీనారాయణ రెడ్డికి తీవ్ర గాయాలు కాగా అనిల్ కుమార్ కు స్వల్ప గాయాలు తగిలాయి. అయితే తీవ్రంగా గాయపడ్డ లక్ష్మి నారాయణరెడ్డిని పులివెందుల పట్టణంలోని స్థానిక బైపాస్ రోడ్డులో గల ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రైవేట్ ఆస్పత్రిలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తికి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందడం జరిగింది. చికిత్స కోసం ఆసుపత్రి సిబ్బంది కీ వేల రూపాయలు కట్టామని పరిస్థితి విషమంగా ఉన్న పెద్ద ఆస్పత్రులకు పంపించకుండా చికిత్స చేయడం వలనే లక్ష్మీనారాయణ రెడ్డి మృతి చెందినట్లు బంధువులు ఆరోపించారు. మృతుని బంధువులు ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. దీంతో పెద్దమనుషులు పంచాయతీ చేసి మూడు లక్షల రూపాయలు ఇప్పించి ఆందోళన విరంప చేసినట్లు తెలుస్తుంది. ఈ సంఘటనపై డాక్టర్ వెంకటేష్ నాయక్ ను వివరణ కోరగా సరైన వైద్యం చేయడం జరిగిందని తీవ్ర గాయాలు కావడం వల్ల అప్పటి ఆసుపత్రికి చేరే సమయానికే పరిస్థితి విషమంగా ఉన్నదని బంధువులకు తెలియజేయడం జరిగిందని వివరణ ఇచ్చారు. ఏది ఏమైనప్పటికీ మనిషి ప్రాణానికి విలువ కట్టడం పలువురు విమర్శిస్తున్నారు.

# శ్రీసిటీని సందర్శించిన 'సిక్కీ' బృందం

## పారిశ్రామికవాడ ప్రత్యేకతలు, వ్యాపార అవకాశాల పరిశీలన




శ్రీసిటీ **కదిలించే వార్త/ జులై 04:** చెన్నైలోని దక్షిణ భారత వాణిజ్య మరియు పరిశ్రమల మండలి కి చెందిన 22 మంది ప్రతినిధుల బృందం శుక్రవారం శ్రీసిటీని సందర్శించింది. శ్రీసిటీ పారిశ్రామిక కార్యకలాపాలు, ఇక్కడ అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతుల అధ్యయనం మరియు పెట్టుబడి అవకాశాల పరిశీలన దిశగా వీరి పర్యటన సాగింది.శ్రీసిటీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (బిసినెస్ డెవలప్మెంట్) బోడ్గన్ జార్జ్ బృంద సభ్యులకు సాదర స్వాగతం పలికారు. చర్చల సందర్భంగా శ్రీసిటీ అత్యుత్తమ మౌళిక సదుపాయాలు, వ్యూహాత్మక స్థానం, వ్యాపారానుకూల పర్యావరణ వ్యవస్థకు సంబంధించి వారికి ప్రదర్శన ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రగతిశీల పారిశ్రామిక విధానాలు, వేగవంత వ్యాపారం (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) గురించి వివరించారు. 31 దేశాలకు చెందిన 235 కి పైగా పరిశ్రమలకు నెలవైన శ్రీసిటీలో విస్తృత వ్యాపార అవకాశాలు ఉన్నాయని, వాటిని పరిశీలించి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని వారిని కోరారు.ఈ పర్యటనపై స్పందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, దక్షిణ భారతదేశ వ్యాపార స్వరూపాన్ని రూపొందించడంలో సిక్కీ పాత్ర ఎంతో కీలకం, విలువైనదని వ్యాఖ్యానించారు. భారీ పరిశ్రమలకే కాకుండా, చిన్న మరియు మధ్య తరహా సంస్థలకు కూడా శ్రీసిటీ అనువైన గమ్యస్థానంగా మారడానికి వీరి పరిశీలనలు, అభిప్రాయాలు సహాయపడతాయన్నారు.ఈ సందర్శనకు అనుమతి ఇచ్చినందుకు సిక్కీ బృందంలోని మెంటర్ ఇన్ఫోకామ్ ఇండియా డైరెక్టర్ ఎలంగోవన్ రాజశేఖర్ శ్రీసిటీ యాజమాన్యానికి కృత్జతలు తెలిపారు. శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, పారిశ్రామిక వాతావరణం తమను విశేషంగా ఆకట్టుకుందని పేర్కొన్నారు. వివిధ రంగాలలోని ప్రముఖ వ్యాపార సంస్థలు, కన్సల్టెన్సీ సంస్థల ప్రతినిధులతో కూడిన ఈ బృందం స్థానిక బ్లూ స్టార్, గార్మెంట్స్, బాల్ బేవరేజెస్, మరికొన్ని పరిశ్రమలను సందర్శించింది. సిక్కీ ప్రాజెక్ట్స్ హెడ్ శ్రీమతి ఆర్.శరణ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఈ పర్యటన కొనసాగింది.1909లో స్థాపించబడిన దక్షిణ భారత వాణిజ్య మరియు పరిశ్రమల మండలి దక్షిణ భారతదేశంలో వ్యాపారాల ప్రయోజనాలను ప్రోత్సహించడం, పారిశ్రామిక అభివృద్ధి మరియు ఆర్థిక వృద్ధికి మద్దతు లక్ష్యంగా పనిచేస్తున్న స్వయం సాధికార సంస్థ.

# వేంపల్లెలో వాసవి మాతకు గోరింటాకు పూజ...



వేంపల్లి **కదిలించే వార్త/ జులై 04:**వేంపల్లె శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆషాఢమాసం పురస్కరించుకుని శుక్రవారం ఆలయంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వాసవి మాతకు గోరింటాకు పూజ నిర్వహించినట్లు ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ తెలిపారు.ఆమె మాట్లాడుతూ గోరింటాకు పూజ అంటే సాధారణంగా శుక్రవారం నాడు స్త్రీలు గోరింటాకు పెట్టుకుని,ఆకు పూజించడం ఒక సంప్రదాయమని తెలిపారు.ఇది ఆరోగ్యం,శ్రేయస్సు కోసం,అలాగే ఇంటిలోని ప్రతికూల శక్తులను తొలగించడానికి ఈ పూజ చేస్తారని తెలిపారు.అనంతరం భక్తీ శ్రద్ధలతో ఆలయంలో గర్భగుడి చుట్టూ వాసవి మాతా ప్రాకారోత్సవం నిర్వహించామన్నారు.ఇందులో భాగంగా ఆలయంలో ఆర్యవైశ్య మహిళలు శ్రీ వాసవి మాతా అష్టోత్తరం,శ్రీలక్ష్మీమాత అష్టోత్తరం,శ్రీ వెంకటేశ్వర స్వామి అష్టోత్తరం,శ్రీ లలితా సహస్రనామం,అలాగే వారాహి నవరాత్రుల్లో తొమ్మిదవ రోజు సందర్భంగా వారాహిమాత కవచం పఠనం,వారాహి నామాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కళ్యాణ మండపం,అవోపా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# లైసెన్స్ ఒకరిది..... అమ్మేది ఇంకొకరు

## లైసెన్స్ పొందిన వారు ఎక్కడో ఉంటారు

### పదవ తరగతి పాస్ కాని వారు దుకాణాలు నిర్వహిస్తున్నారని వినిపిస్తున్న ఆరోపణలు...



ఆత్మకూర్ /**కదిలించే వార్త/ జులై 04:** వారు ఇచ్చిందే విత్తనం... వారు ఇచ్చినవే ఎరువులు, మందులు ఇది మండలంలోని ఫర్టిలైజర్ దుకాణాలలో పరిస్థితి. దుకాణాలను లైసెన్స్ పొందిన వ్యక్తులు కాకుండా వేరే వాళ్ళు నడిపిస్తున్నట్లు గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. కనీస అర్హత లేకపోయినా ఎరువుల పేర్లు పూర్తిగా తెలవకున్నా ఎలాంటి ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా రైతులకు విక్రయిస్తూన్న ఫర్టిలైజర్స్ విరివిగా వేలుస్తున్నాయి. రసాయన మందులు అమ్మాలంటే తప్పనిసరిగా ఎవరి సర్టిఫికెట్ ద్వారా లైసెన్స్ పొందారో వారిని టెక్నికల్ పర్సన్ గా దుకాణంలో ఉంచాల్సి ఉంటుంది కానీ దుకాణాల్లో టెక్నికల్ పర్సన్ లేకుండానే విక్రహాలు సాగుతున్నట్లు తెలుస్తోంది. సర్టిఫికెట్ కలిగిన వ్యక్తులు ఎక్కడో ఉంటారు ఇక్కడ కనీసం పదవ తరగతి పాస్ కానీ వారు దుకాణాలు నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వ్యవసాయ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తుండటంతో ఫర్టిలైజర్ దుకాణదారులకు అడ్డు లేకుండా పోతుంది.

# గొర్ల పంపిణీ పథకానికి రెండు లక్షల నగదు బదిలీ అమలు చేయాలి

## రాష్ట్ర అధ్యక్షుడు కిల్లె గోపాల్



హనుమకొండ **కదిలించే వార్త/ జులై 04:** గొర్రెల మేకల పెంపకం దారులందరికీ గత ప్రభుత్వం గొర్లను పంపిణీ చేస్తామని ప్రకటించి కొంతమందికి ఇచ్చి మరి కొంత మందితో డిపాజిట్ కట్టించుకొని గోర్లు పంపిణీ చేయకుండా మోసం చేసిందని గొర్రెల, మేకల పెంపకం దార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిల్లె గోపాల్ తీవ్రస్థాయిలో ప్రభుత్వంపై మండిపడ్డారు. గొల్ల కురుమలు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడి సమస్యలు పరిష్కరించు కోవాలని ప్రజా గాయకుడు, కవి, వరంగల్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా మూడో మహాసభ సందర్భంగా కాజీపేట రైల్వే స్టేషన్ నుండి ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సంఘం జెండాను సీనియర్ నాయకులు తొట్టే ఆగయ్య ఆవిష్కరించారు. దొడ్డి కొమరయ్య సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు క్రీశే కాసాని ఐలయ్య చిత్రపటాలకు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ప్రజా గాయకుడు కవి వరంగల్ శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించారు. మహాసభ అధ్యక్షులుగా గంటే సమ్మయ్య, బండి పర్వతాలు, వేల్పుల రమేష్, వ్యవహరించారు. ఈ మధ్యకాలంలో చనిపోయిన గొర్ల కాపరులకు ఉగ్రవాద దాడిలో చనిపోయిన పర్యాటకులకు రెండు నిమిషాలు సంతాపం ప్రకటించి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కిల్లి గోపాల్, ప్రజా గాయకుడు కవి వరంగల్ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రెండు లక్షల నగదు బదిలీ ద్వారా గొర్ల పంపిణీ చేస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న గొర్ల పంపిణీకి నగదు బదిలీ అమలు చేయకుండా కట్టిన డీడీలు వాపసు ఇచ్చిందని గొల్ల కురుమలకు తీవ్రంగా అన్యాయం చేశారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సంవత్సరానికి మూడుసార్లు నట్టల మందు ఉచితంగా వ్యాక్సినేషన్ ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికి గొర్రెలకు నట్టల మందులు వేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రభుత్వ బంజర భూములు 559,1016 జీవో ప్రకారం భూములు కేటాయించాలని డిమాండ్ చేశారు. 3 సంవత్సరాల సంఘం రిపోర్ట్ ను జిల్లాలో ప్రవేశపెట్టారు. మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఉత్స రవీందర్, విద్యా వంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు దాసరి కోటేశ్వర్, స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, కేయూ ప్రొఫెసర్ గాడవేనా శ్రీకాంత్ యాదవ్, ప్రొఫెసర్ గడ్డం కృష్ణ, బండారి నారాయణ వంద్రకోట కుమార్, గండ్రకోట పవన్, కల్వ కుమార్ స్వామి, నల్లమెట్ల చిన్నరాజు, కాసాని పరుశురాములు, రొట్టె భీమన్న, నాగన్న, బోయిన బాబురావు, పిండి రాజు మడక ఐలయ్య, బైక్ అని ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతలేని మరమ్మత్తులు

# 19 లక్షల నిధులు మంజూరు.

### తూతూ మంత్రంగా మరమత్తులు జేబులు నింపుకున్న గుత్తేదారుడు, జిల్లాఅధికారులు.



పామిడి **కదిలించే వార్త/ జులై 04:** మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డుకు సమీపంలో గల దళిత బాలుర సాంఘిక సంక్షేమ వసతిగృహం మరమ్మత్తులకు గాను కూటమి ప్రభుత్వం 19 లక్షల రూపాయలను మంజూరు చేసినది. అందులో వర్షం వస్తే ఒక భాగం కారుతుందని, ఫ్లోరింగ్ చేశారు. నాణ్యతలేనందున ఫ్లోరింగ్ అంతా చీలికలు ఏర్పడ్డాయి. కొద్ది కాంపౌండ్ వాల్ నిర్మించారు. వాటికి ప్లాస్టింగ్ కూడా వేయలేదు, వసతి గృహం గోడలన్నీ చీలుకలతో దర్శనమిస్తున్నాయి. లెట్రిన్ బాత్రూంలు పెంట కుప్పలతో దుర్గంధం వెద జల్లుచున్నది. చూసిన మేధావులు పరిశీలకులు అనుభవం ఉన్న కాంట్రాక్టర్లు ఈ వర్కుకు 19 లక్షలు నిధులు కేటాయించారాని ముక్కున వేలు వేసుకుంటున్నారు. చేసిన పనులకు కేవలం 5,6 లక్షల కంటే ఎక్కువ అయిందని తెలుపుతున్నాను. శుక్రవారం అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) గుంతకల్లు నియోజకవర్గ వర్గం అధ్యక్షులు వి.వినోద్ తన కార్యవర్గ బృందంచే చేసిన మరమ్మత్తుల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల వివభాగంలో మంజూరైన ఈ వర్క్ ను జిల్లాఅధికారులు పరిశీలించ లేదంటే గుత్తేదారుడు, జిల్లా అధికారులు కుమ్మక్కై జేబులు నింపుకొని ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టారని, దళితులు దళిత హాస్టల్లు అంటే అంత అలుసా అని ఆవేదనపరిచారు. ఇందులోగుత్తేదారుడికి దాదాపు 10 నుంచి 12 లక్షల వరకు ఆదాయం మిగిలింటుందని,ఇది కేవలం 5,6 లక్షల రూపాయల కంటే ఎక్కువ అయ్యిండదని,రంగుల పూతతో మేకప్ చేశారని, వర్షం వస్తే ఎదా ప్రకారం గదులు కారుతాయని దీనిపై జిల్లా కలెక్టర్, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే విద్యార్థి సంఘాలన్నీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత విద్యార్థి సమైక్య నాయకులు వి.వినోద్ మండలం నాయకులు ఫయాజ్ ఆసిఫ్ సల్మాన్ హర్షిత్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## ఎఐటీయూసీ హనుమకొండ జిల్లా సమితి అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి




హనుమకొండ **కదిలించే వార్త/ జులై 04:** కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ శుక్రవారం కాజీపేట చౌరస్తా సర్కిల్ లో జూలై 9న దేశవ్యాప్తంగా జరుగనున్న సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో గోడపత్రికలను జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ, హనుమకొండ జిల్లా సమితి అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి, మద్దేల ఎలేష్ మాట్లాడుతూ దేశంలోనే కార్మికులు దశాబ్ద కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్రం బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్మికుల హక్కుల చట్టాలను బడా పెట్టుబడుదారులకు అనుకూలంగా చట్టాలను మారుస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేయటాన్ని కార్మికులంతా వ్యతిరేకించాలని కార్మిక హక్కులు ఉపసంహరించుకునేంత వరకు ఐక్యమత్యంతో కార్మికులంతా పోరాడాలని సూచించారు. బిజెపి ప్రభుత్వం కేవలం ఈ దేశంలో ఉన్న సంపన్నులకు వారి ప్రయోజనాల కొరకే ఈ ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 9న దేశంలో ఉన్న కార్మికులందరూ సమ్మెలో పాల్గొంటున్నారని ఈ సమ్మె ప్రభావం కేంద్ర ప్రభుత్వానికి తెలిసే విధంగా కార్మికులందరూ సమ్మెలో పాల్గొనాలని ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా వేలాది మంది సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎఐటీయుసి నాయకుడు శంకర్ నాయక్, మునిగాల బిక్షపతి, రీల్ పూర్ణచందర్, ప్రవీణ్, వినోద్, భవణ నిర్మాణం కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు పింఛన్లు మాత్రమే అందిస్తూ మిగతా స్కీమ్ లను నిర్లక్ష్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం



పామిడి **కదిలించే వార్త/ జులై 04:** పామిడి మండల కేంద్రంలో ఖాదర్ పేట గ్రామంలో ప్రభుత్వ హైస్కూల్ ఆవరణంలో హరిత దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు, బి.మోహన్ నాయక్ దివ్యాంగులతో కలిసి సమావేశ నిర్వహించారు బి.మోహన్ నాయక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధాకారంలోకి వచ్చి సంవత్సరం అయినా ఒక్క పింఛన్లు మాత్రమే అందిస్తూందని మిగతా స్కీమ్స్, హౌసింగ్, ట్రైసైకిల్స్, 4వీలర్ బైక్స్, ఉపాధి, ఉద్యోగాలు,ఏమీ అందించడం లేదని సొంత ఇల్లు లేక దివ్యాంగులు బాడగ ఇంట్లో ఉంటూ బడాగ, కట్టలేక, ఉపాధి, లేక ఉద్యోగాలు లేక జీవనం కొనసాగించడం చాలా కష్టంగా ఉందని కూటమి ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ పథకాలు హౌసింగ్, 4వీలర్, బైక్స్, ట్రై సైకిళ్ళు, వెంటనే అందిస్తే దివ్యాంగులు ఏదో పని చేసుకుని జీవనం సాగిస్తారని తెలిపారు ,గతంలో ఎన్నో రకాల సహాయం చేస్తుండేదని ఫండ్స్ ఆగిపోయినందు వల్ల దివ్యాంగులకు అందే సహాయం ఆగిపోయిందని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులకు ఇచ్చేలోన్స్ ను ఘారిటి లేకుండా ఇవ్వాలని కోరారు ఈకార్యక్రమంలో రమేష్ అంజి భాస్కర్ రాజు రాజశేఖర్ యాదవ్ మణికంఠ గోపినాథ్ శంకర్ చంటి వెంకటేష్ శ్రీనివాస్ పాల్లోన్నారు

# ఎన్నికల విధులు నిబంధనల పైన

# అవగాహన కలిగి ఉండాలి!

## పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ!



ఆత్మకూర్/ **కదిలించే వార్త/ జులై 04:** ఆత్మకూర్ : బూత్ లెవెల్ అధికారులు ఎన్నికల విధులు నిబంధన పైన అవగాహన కలిగి ఉండాలని పరకాల ఆర్డిఓ నారాయణ పిలుపునిచ్చారు శుక్రవారం ఆత్మకూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఆత్మకూరు దామెర మండలాల బి ఎల్ ఓ లకు శిక్షణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో నారాయణ మాట్లాడుతూ బి ఎల్ వో లు ఓటరు జాబితాలో నమోదులు తప్పుల సవరణలు , బదిలీలు తొలగింపులు పైన వినియోగించాల్సిన ఫారంలను పూర్తి చేయడంపై మాస్టర్ ట్రేనిలతో శిక్షణ ఇచ్చారు తొలగింపులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు నూతనఓటర్ నమోదు నిరంతర ప్రక్రియని ప్రజలకు అవగాహన కలిగించే లా బిఎల్ఓ లు కృషి చేయాలని ఆయన సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకులు విధిగా ఓటు హక్కును నమోదు చేసుకునేలా కృషి జరగాలన్నారు రానున్న ఎన్నికల సక్రమంగా విధులను నిర్వహించాలని తెలిపారు ఆత్మకూర్త తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తాసిల్దారులు సూర్య ప్రకాష్ భద్రయ్య ఆత్మకూర్ దామెర డిప్యూటీ తాసిల్దార్లు భాస్కర మూర్తి యూసుఫ్ ఖురేషి సూపర్వైజర్లు బి ఎల్ వో లు సిబ్బంది పాల్గొన్నారు.

# దోమల నివారణకు ఆయిల్ బాల్స్ విడుదల

## సబ్ యూనిట్ అధికారి: సిద్దయ్య



పులివెందుల **కదిలించే వార్త/ జులై 04:** పులివెందుల అర్బన్ పరిధిలోని చందమామ డాబా దగ్గర విజయ హోమ్స్ దగ్గర జాతీయ డెంగ్యూ మాసోత్సవం, మరియు ఫ్రైడే-డ్రైడే సందర్భంగా నీరు నిలిచిన ప్రదేశంలో దోమల నివారణ కోసం ఆయిల్ బాల్స్ విడుదల చేయడమైనది. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ జిల్లా మలేరియా అధికారి శ్రీమతి. మనోరమ ఆదేశాలు ఇవ్వడంతో ఇందుకోసం అవసరమైన ఆయిల్ బాల్స్ తయారు చేయించినట్లు తెలిపారు. ఆయిల్ బాల్స్ ను మురుగునీటి లో, వర్షపు నీరు చేరే ప్రదేశాల్లో వైద్య సిబ్బందితో వేయించినట్లు తెలిపారు. నీరు నిలిచిన ప్రదేశాల్లో దోమల నివారణ చర్యల్లో భాగంగా దోమల లార్వా (గుడ్డు) ని నివారించేందుకు ఆయిల్ బాల్స్ వేశాము. ఇలా చేయడం వల్ల ఆయిల్ బాల్స్ నుండి ఆయిల్ అనేది విడుదల అయ్యి దాని యొక్క చమురు నీటి పైన ఒక చిన్న పొర లాగా ఏర్పడి దోమల యొక్క లార్వా పుట్టుక దశలోనే తొలగించ బడుతుందని తెలిపారు. ఆయా ప్రదేశాల్లో పదుల సంఖ్యలో ఆయిల్ బాల్స్ ను వదిలినట్లు వారు వివరించారు. దోమల నివారణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వారు ఇప్పటికే పలు గ్రామాలలో అయిల్ బాల్స్ చేయించినట్లు వివరించారు. ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా, చెత్తాచెదారం మురికి కాల్వలో ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలు సహకరించాలని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సోమలింగారెడ్డి, శేషగిరి నాయక్, ప్రేమలత, ఆశా కార్యకర్త సావిత్రి పాల్గొన్నారు.

# ప్రజాసేవే " జై భీమ్ రావ్ భారత్ పార్టీ "లక్ష్యం

## -ఉరవకొండ ఇంచార్జ్ రామప్ప నాయక్



కూడేరు**కదిలించే వార్త/ జులై 04:** ప్రజలకు సేవ చేయాలన్నదే "జై భీమ్ రావ్ భారత్ పార్టీ" లక్ష్యమని ఆ పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ రామప్ప నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం జై భీమ్ రావ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో కూడేరు మండలం జల్లిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పేద విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు ,ఇతర విద్యాసామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా రామప్ప నాయక్ మాట్లాడారు .ఇప్పటికే వృద్ధులకు, ఆపదలో ఉన్న వారికి ,పేదలకు పలు రకాలుగా సేవ చేశామని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని ప్రజా సేవా కార్యక్రమాలను చేపట్టడానికి ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు కార్యక్రమంలో రాప్తాడు ఇంచార్జ్ నారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# డా: అపర్ణ ఆధ్వర్యంలో చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో హెల్త్ క్యాంప్




పరకాల/నడికూడ **కదిలించే వార్త/ జులై 04:** హనుమకొండ జిల్లా నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజున హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ అపర్ణ మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే జబ్బుల గురించి జ్వరము, జలుబు, విరేచనాలు, కడుపునొప్పివచ్చే వ్యాధుల పట్ల ఎలా ఉండాలో, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో పిల్లలకు వివరించారు. అదేవిధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ విద్యార్థులను కోరారు. అనంతరం విద్యార్థులందరినీ పరీక్షించి అవసరమైన మందులు విద్యార్థులకు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు కంచ రాజ్ కుమార్, మేకల సత్యపాల్, ఏఎన్ఎం రేణుక, హెల్త్ అసిస్టెంట్ వేణుగోపాల్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఆర్థిక ఘనాపాటి 'కొనిజేటి' - గురి తప్పని విలుకాడు 'అల్లూరి'

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీ ఖాన్



కడప **కదిలించే వార్త/ జులై 04:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దశాబ్దాల తరబడి ఆర్థిక శాఖ మంత్రిగా కొణిజేటి రోశయ్య చేసిన సేవలు ఆయనను ఆర్థిక ఘనాపాటి గా నిలిపాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ శుక్రవారం రోశయ్య జయంతి సందర్భంగా స్పష్టం చేశారు. అలాగే బ్రిటిష్ తెల్లదొరలను హడలెత్తించిన గురి తప్పని విలుకాడులా చరిత్రకెక్కిన అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్య సమరయోధుడిగా కీర్తి గడించినట్లు అల్లూరి జయంతి సందర్భంగా పేర్కొన్నారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వాల హాయం లో ఆర్థిక మంత్రిగా పనిచేసిన రోశయ్య దివంగత ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం, చెన్నారెడ్డి ప్రభుత్వం, కోట్ల విజయభాస్కర్ రెడ్డి వంటి మరెందరో ముఖ్యమంత్రుల ప్రభుత్వాల్లో కీలకపాత్ర పోషించారని కీర్తించారు. ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. అదేవిధంగా బ్రిటిష్ పాలకులకు ఎదు రోడ్డి విల్లు ఎక్కుపెట్టిన విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు అంటూ కీర్తించారు. బ్రిటిష్ తూటాలకు ఎదురొడ్డి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణా లర్పించిన సమరయోధుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఇలాంటి మహానుభావుల ను స్మరించుకోవడం ద్వారా మనం ఎంతో ప్రేరణ పొందవచ్చునని వివరించారు. ఇలాంటి చారిత్రక పురుషుల అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందన్నారు.

## జోనల్ వర్క్ షాప్ ఎదుట రీజినల్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా



కడప **కదిలించే వార్త/ జులై 04:** కడప నగరం ఆర్టీసీ జోనల్ వర్క్ షాప్ ఎదుట రీజినల్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగిందని రీజినల్ కార్యదర్శి అంకిరెడ్డి,జోనల్ ఉపాధ్యక్షుడు మోహన్ రావు లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అధ్యక్షులు రామాంజనేయులు హాజరై అధ్యక్ష వహించారు. శనివారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ జోనల్ వర్క్ షాప్ లో కార్మికుల కు అనేక సమస్యలు పరిష్కారం కొరకై ఈ ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బివి నారాయణ, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రవి నాయక్, వర్క్ షాప్ అధ్యక్ష కార్యదర్శులు వివి సుబ్బారెడ్డి, కెవిపి సుబ్బారెడ్డి, టైర్ షాప్ కార్యదర్శి వివి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా పి4 మోడల్ ద్వారా రాష్ట్రాన్ని మొదటి స్థానం నిలబెట్టే ప్రణాళిక

ఎమ్మెల్యే మాధవి రెడ్డి



కడప **కదిలించే వార్త/ జులై 04:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకొచ్చిన స్వర్ణాంధ్ర 2047లో భాగంగా పీ4 మోడల్ ద్వారా రాష్ట్రాన్ని భారత దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టేలా ప్రణాళికకు రూపకల్పన జరుగుతోందని కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా కడప నగరంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. స్వర్ణాంధ్ర 2047లో భాగంగా రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక తయారు చేశారని, అందులో భాగంగా జిల్లా స్థాయిలో ఏర్పాటయ్యే కమిటీ చైర్మన్‌గా ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలను నియమించి వారికి స్పెషల్ ఆఫీసర్, సిబ్బందితోపాటు ఇద్దరు సమాజ సేవలకును సభ్యులుగా చేర్చుకోవడం జరిగిందన్నారు. స్వర్ణాంధ్ర కడప%-%2047లో భాగంగా స్థానికంగా ఎలాంటి సమస్యలు ఉన్నాయి? ఆర్థిక ఆదాయం, పరిశ్రమల వివరాలు, వ్యవసాయపరంగా ఉన్న ఆదాయం, సేవా రంగంలో నియోజకవర్గ శాతం తదితర అంశాలతో వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు. అయితే జిల్లాలోని మిగతా నియోజకవర్గాలతోపోలిస్తే కడప నియోజకవర్గంలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయన్నారు. పర్ క్యాపిటా ఇన్‌కమ్ కడప నియోజకవర్గంలో లక్షా 87 వేలు ఉండగా, పులివెందుల కూడా 3 లక్షలు, కమలాపురం.2.50 లక్షలు, జమ్మలమడుగు 3 లక్షలతోపాటు మిగతా ప్రాంతాల్లో ఇక్కడి కంటే మెరుగ్గా ఉందన్నారు. ఇందుకు ప్రధాన కారణాలు మన ప్రాంతం చిన్న విస్తీర్ణంలో తక్కువగా ఉండడం, పరిశ్రమలు లేకపోవడం, గత పాలకుల తీరుతో అభివృద్ధి శూన్యం తదితర కారణాలు అనేకం ఉన్నాయన్నారు. రాబోయే కాలంలో మేధావులు, ఇతర అన్ని రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న వారితో సమావేశాలు నిర్వహించి కడపను ఎలా ముందుకు తీసుకు వెళ్లాలన్న విషయం చర్చిస్తామన్నారు. అలాగే సచివాలయ స్థాయి నుంచి ప్రజల వివరాలను సేకరిస్తూ అనేక అంశాలను రాబట్టి స్వర్ణాంధ్ర కడప దిశగా అడుగులు వేయడం జరుగుతుందన్నారు. ప్రజలను కూడా చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కడపను అన్ని విధాల అభివృద్ధి పథంలో పయనించేందుకు, స్వర్ణ కడప సాధనకు కృషి జరుగుతుందని ఆమె వివరించారు.

## డాక్టర్ వైయస్సార్ ఆర్కి టెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థుల జీవితాలతో చెలగాటం మానుకోవాలి

వైఎస్ఆర్సిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఆదిత్య



కడప**కదిలించే వార్త/ జులై 04:** కడపలోని డాక్టర్ వైఎస్సార్ అర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్శిటీ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం మానుకుని వర్శిటీకి తక్షణమే కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతులు లభించేలా చూడాలని వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు దేవిరెడ్డి ఆదిత్య డిమాండ్‌చేశారు. శనివారం ఈ సందర్భంగా కడప నగర శివార్లలోని డాక్టర్ వైఎస్సార్ అర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్శిటీలో విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు వైఎస్సార్ సీపీ యువజన విభాగం నాయకులు మద్దతు తెలియజేసి ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి ఆదిత్య మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కడపలో మాజీ సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి డాక్టర్ వైఎస్సార్ అర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేశారన్నారు. 2020లో అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఆకాంక్షిస్తూ డాక్టర్ వైఎస్సార్ అర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేశారన్నారు. అంతేకాకుండా ఈ యూనివర్శిటీకి శాశ్వత భవనాలు ఉండాలన్న ఉద్దేశ్యంతో పెండ్లిమర్రి మండలం గంగన్నపల్లె వద్ద స్థలాన్ని కేటాయించారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం వైఎస్సార్ పేరు ఉందని భావిస్తూ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అనుమతులు మంజూరు చేయడం లేదన్నారు.ఇక్కడ వర్శిటీకి తాత్కాలిక వీసీ, రిజిస్ట్రార్, లెక్చరర్ లేరన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 138 మంది రిక్రూట్ చేసే జారీ చేసిన జీఓను కోర్టులో వేసి స్టే తీసుకు రావడం దారుణమన్నారు. గత మూడు రోజులుగా విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఉధృతంగా ఆందోళనలు నిర్వహిస్తున్నా కనీసం వీసీకిగానీ, కూటమి ప్రభుత్వం చీమకుటినట్లు లేదన్నారు. రాష్ట్రంలో సగం యూనివర్శిటీలకు వీసీలను నియమించుకోలేని స్థితిలో విద్యాశాఖ ఉందన్నారు. ఇప్పటికైనా వైఎస్సార్ అర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్శిటీ విద్యార్థుల తెలియజేస్తున్నట్లు ఆయా అంశాలను ప్రభుత్వం పట్టించుకోకపోయినా, యూనివర్శిటీని రద్దు చేసినా, ఇక్కడినుంచి తరలించినా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులతోపాటు, వైసీపీ యువజన విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదవాడికి ఇందిరమ్మ రాజ్యంలోనే న్యాయం

పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్




పరకాల **కదిలించే వార్త/ జులై 04:** హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు చలో ఎల్బీ స్టేడియం హైదరాబాద్ మల్లికార్జున్ ఖర్గే బహిరంగ సభకు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బయలుదేరడం జరిగినది. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. మల్లికార్జున్ ఖర్గే దేశంలో ఎక్కడలేని విధంగా గ్రామస్థాయి అధ్యక్షులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడ్డ కార్యకర్తలకు తప్పకుండా అవకాశాలు కల్పించాలని బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సభ ద్వారా ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే సంక్షేమ పథకాలు గ్రామస్థాయి వాటి స్థాయి అందే విధంగా ప్రజలకు చేరవేసే విధంగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంకుమేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ కొలువురి రాజేశ్వరరావు, కమిటీ సభ్యులు ఒంటెరు రామ్మూర్తి, ఎండి రంజాన్ అలీ, మడికొండ సంపత్, రాఘవరెడ్డి, వెంకటస్వామి, బుర్ర రాజముగిలి, నలేల అనిల్, రఘుపతి గౌడ్, శ్రీశైలం గౌడ్, వంటేరు శ్రావణి, కుమార్, మంద నాగరాజు, బొమ్మగంటి చంద్రమౌళి, లక్కం శంకర్, బొచ్చు బాబు, గొట్టి రమేష్, జితేందర్, యాకుబూ పాషా, కిషోర్, రవి, సీను, రవి కుమార్, తదిరులు పాల్గొన్నారు.

## నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్, 22ఏ సమస్యల పరిష్కారానికి చర్యలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం,**కదిలించే వార్త/ జులై 04:** అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం సాయంత్రం జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ, డిఎల్సి/ డిఎల్ఎస్సి సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్ ని, 22ఏ భూములను తొలగించేందుకు, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వస్తున్న అర్జీలకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతివారం ఒక మండలం నుంచి ఒక డాటెడ్ ల్యాండ్స్, ఒక 22ఏ కేసులకు సంబంధించి ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఈ సమావేశంలో 22ఏకు సంబంధించి 19 క్లెయిమ్స్ ని విచారించడం జరగగా, అందులో 4 ఆమోదించగా, 13 తిరస్కరించగా, 2 దరఖాస్తులను పునః పరిశీలించాలన్నారు. డాటెడ్ ల్యాండ్స్ కి సంబంధించి 1 క్లెయిమ్స్ ని విచారించడం జరగగా, ఆ కేసుని పునః పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆయా మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9 తేదీ న 10 కేంద్ర కార్మిక సంఘాలు, ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్( ఏఐబిఇఏ) పిలుపు మేరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

ఏఐబిఈఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంట నారాయణరెడ్డి



కడప **కదిలించే వార్త/ జులై 04:** ఈనెల 9వ తేదీన 10 కేంద్ర కార్మిక సంఘాలు ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలుగు మేరకు దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతుందని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంటా నారాయణరెడ్డి తెలిపారు. అంతకు ముందు శనివారం సమ్మె పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ వాటి స్థానంలో 4 ఇండస్ట్రియల్ రిలేషన్ కోడ్లను ప్రవేశపెట్టి కార్మిక హక్కులను హరించటం జరుగుతుందనారు. కార్మిక చట్టాల రద్దు వల్ల జరిగే నష్టం ఏమిటి? పని వేళలు 8 గంటల నుండి 12 గంటలకు మార్చబడతాయి(అంటే ఉదయం 08.00 గం. నుండి రాత్రి 08.00 గం. ల వరకు పని చేయాల్సి రావచ్చన్నారు. ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు విధానంలో మాత్రమే భవిష్యత్తులో ఉద్యోగాలు ఉంటాయన్నారు. 300 మందిలోపు ఉద్యోగులు ఉన్న సంస్థను యాజమాన్యం నిర్ణయం ఆధారంగా రద్దు చేయవచ్చన్నారు. మన హక్కుల సాధన కోసం ఆందోళన కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉండదు. ఒకవేళ చేపట్టాలన్నా 60 రోజుల ముందస్తు నోటీసు అందించాల్సి ఉంటుందన్నారు. మహిళతో రాత్రి వేళల్లో పని చేయించకూడదు అనే నిబంధన తొలగించబడుతుందన్నారు.ఇవే కాక మరెన్నో కఠినమైన నిర్ణయాలు ఈ చట్టాల రద్దు కారణంగా అమలులోకి రాబోతున్నాయన్నారు. 9 జులై, 2025 జరగబోవు సమ్మెలో మనం ఏం చేయాలి? ఆంధ్రప్రదేశ్ కో- ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 13 డి.సి.సి.బి ల ముఖ్య కార్యనిర్వాహణాధికారులకు సమ్మె నోటీసు పంపించడం జరిగింది. 9 జులై, 2025న ఉద్యోగులు విధులకు హాజరు కాకూడదన్నారు. సెలవు దరఖాస్తు పెట్టాల్సిన అవసరం లేదు. మీ మీ ప్రాంతాల్లో కేంద్ర కార్మిక సంఘాలు, బ్యాంకు ఉద్యోగ సంఘాలు చేయబోవు ధర్నా కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలియచేయాలి. ఎవరైనా మిమ్ములను విధులకు హాజరవ్వాలని ఒత్తిడి చేస్తే అసోసియేషన్ నాయకత్వం దృష్టికి తీసుకురావాలి. మన హక్కుల సాధన కోసం, భవిష్యత్ తరాలకు మరిన్ని ప్రయోజనాలు అందించడం కోసం మనం చేస్తున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్గదర్శిగా నిలిచిన అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి కుమార్తె దగ్గుపాటి అశ్రిత

దగ్గుపాటి ఫౌండేషన్ తరపున

25 కుటుంబాలను దత్తత తీసుకున్న అశ్రిత

సీఎం చంద్రబాబు అధ్యక్షతన స్వర్ణాంధ్ర-

పీ4 ఫౌండేషన్ తొలి సమావేశం

పీ4 చైర్మన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో సమావేశం

5651 కుటుంబాలను దత్తత తీసుకునేలా ప్రణాళిక

విద్యాసంస్థలు, వ్యాపార వర్గాల వారు ముందుకు రావాలని

ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపు






అనంతపురం, **కదిలించే వార్త/ జులై 04:** ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 4 కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేందుకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుమార్తె దగ్గుపాటి అశ్రిత ముందుకొచ్చారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన స్వర్ణాంధ్ర-పీ4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. జూమ్ ద్వారా అనంతపురం నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. %ూ%4 చైర్మన్ దగ్గుపాటి ప్రసాద్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఎమ్మార్వో హరికుమార్, ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ కమిషనర్ పావనితో పాటు పీ4బృందం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన సందేశాన్ని అంతా విన్నారు. తొలి జనరల్ బాడీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పీ-4 లోగో ఖరారు చేశారు. పంద్రాగస్టు నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఈ సమావేశంలోనే తాము 25 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు దగ్గుపాటి ఫౌండేషన్ ప్రకటించింది. 25 కుటుంబాలను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు తాము కృషి చేస్తామని దగ్గుపాటి అశ్రిత తెలిపారు. నగర కమిషనర్ బాలస్వామితోపాటు పీ4 బృందం మొత్తం అభినందించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ పీ-4 కార్యక్రమం అన్నది దేశంలో ఎక్కడా లేదని... పేద కుటుంబాలను ఉన్నత స్థానాలకు చేర్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమం పై ఎవరు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ఆయన సూచించారు. పీ4ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రత్యేకంగా కమిటీలు వేసుకున్నట్లు చెప్పారు. ముఖ్యంగా అనంతపురం నగరంలో 5651 కుటుంబాలను గుర్తించామని ఆ కుటుంబాలు అత్యంత నిరుపేద స్థితిలో ఉన్నాయన్నారు. ఈ కుటుంబాలకు చేయూతనిచ్చి ముందుకు నడిపించే విధంగా దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నగరంలో ఎక్కువగా విద్యాసంస్థలు, ఆస్పత్రులు, పరిశ్రమలు, హోటళ్లు ఎక్కువగా ఉన్నాయని ఇలాంటి వారు పీ4 కార్యక్రమంలో భాగస్వామ్యమై మార్గదర్శిగా నిలవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. పీ4 అంటే కేవలం ఒక కుటుంబానికి ఆర్థిక సాయం చేయడమే కాదని.. ఆ కుటుంబాలకి అన్ని విధాలుగా అండగా ఉండి.. వారు ఉన్నతంగా రాణించే విధంగా సహకారం అందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం అని ఎమ్మెల్యే దగ్గుబాటి స్పష్టం చేశారు.

## భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలి

శాంతి భద్రతలపై ప్రత్యేకంగా నిఘా ఉంచాలి

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ



అనంతపురం, **కదిలించే వార్త/ జులై 04:** మతసామరస్యానికి అతీతంగా గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతోందని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం సింగనమల నియోజకవర్గం, నార్పల మండలం, గూగూడు కుళ్లయిస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆంజనేయస్వామి వారిని మరియు కుల్లాయ స్వామిని ఎంపీ దర్శించుకోవడం జరిగింది. - అనంతరం ఎంపీ మాట్లాడుతూ రాబోవు రెండు, మూడు రోజుల్లో భక్తులు సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉన్నందువలన పోలీస్ డిపార్టుమెంటు వారు జాగ్రత్తలు తీసుకోవాలని, శాంతి భద్రతలపై ప్రత్యేకంగా నిఘా ఉంచాలన్నారు. భక్తులకు క్యూలైన్లో ఎటువంటి అసౌకర్యం లేకుండా చూసుకోవాలన్నారు. భక్తులకు తగినభద్రత కల్పించి చక్కటి దర్శనాన్ని కల్పించాలని డిఎస్పికి, పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. క్యూలైన్ లలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బాధ్యత తీసుకోవాలని, సమస్యలు లేకుండా చూడాలని ఆలయ ఈవోకి తెలియజేశారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపుని సందర్శించి దేవుడు దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి సమస్యలు రాకుండా అవసరమైనటువంటి మందులను అందుబాటులో ఉంచాలని సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. గూగూడులో పార్లమెంట్ నిధులతో ఏర్పాటు చేస్తున్న నూతన వాటర్ ప్లాంట్ ని స్థానిక అధికారులతో నాయకులు తో కలిసి సందర్శించి వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. క్యూలైన్ లో ఉన్నటువంటి చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఐసిడిఎస్ సిబ్బందికి సూచించారు. భక్తులకు ఎటువంటి నీటి సమస్య లేకుండా త్రాగునీరు మరియు ఇతర అవసరాలకు నీటిని సరైన సమయంలో అందించాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలనే దిగ్విజయంగా పూర్తి చేయాలన్నారు. పారిశుద్ధ్యాన్ని మరింత జాగ్రత్తగా చూడాలని అధికారులందరితో సమావేశాన్ని నిర్వహించి గ్రామంలోనూ మరియు ఆలయ పరిసరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు, డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ, తహసీల్దార్, ఈవో శోభారాణి, ఇతర అధికారులు మరియు సిబ్బంది, స్థానిక నాయకులు, గూగూడు సర్పంచ్ రమణమ్మ, సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మిద్దెల నరసింహులు, రైల్వే బోర్డు మెంబెర్ శివ ప్రసాద్, మాజీ సర్పంచ్ రామాంజినేయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## పన్ను ఎగవేతదారులను కట్టడి చేయాలి

బెస్ట్ ప్రాక్టీసెస్ అమలుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ను

ఇంటర్ డిపార్ట్మెంటల్ అనుసంధానం చేస్తూ లైవ్ సమాచారం

అందుబాటులో ఉంటే ఎంతగానో ఉపయోగకరం

రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ

వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రులతో కూడిన కమిటీ

వర్చువల్ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ

మంత్రివర్యులు పయ్యావుల కేశవ్..






అనంతపురం, **కదిలించే వార్త/ జులై 04:** దేశవ్యాప్తంగా వస్తున్న జీఎస్టీ పన్నుల సరళిని పరిశీలించడానికి ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ శుక్రవారం న్యూఢిల్లీలో సమావేశమైనది. గోవా ముఖ్యమంత్రి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీలో సభ్యులుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక %ు% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి భవనం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ కమిటీలో సభ్యులుగా గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ పి. సావంత్ కన్వీనర్ గా ఉన్నారు. సభ్యులుగా బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, చత్తీస్ గడ్ ఆర్థిక మంత్రి ఓం ప్రకాష్ చౌదరి, గుజరాత్ ఆర్థిక మరియు ఇంధన శాఖ మంత్రి కనుభాయ్ దేశాయ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక %ు% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవర్, పంజాబ్ ఆర్థిక మంత్రి హర్పాల్ సింగ్ చీమా, తమిళనాడు ఆర్థిక మరియు మానవ వనరుల నిర్వహణ మంత్రి తంగం తెన్నరసు, తెలంగాణ ఆర్థిక %ు% ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉన్నారు. ఈ కమిటీ ఈరోజు సమావేశమైనది సదరు సమావేశంలో ఎస్జీఎస్టీ, ఐజిఎస్టీ పన్ను చెల్లింపులపై, జీఎస్టీ పన్ను ఎగవేత దారుల గుర్తింపు, వాటి కట్టడికి తీసుకోవాల్సిన చర్యలు, మరింత మెరుగ్గా జీఎస్టీ వసూళ్లు చేయుటకు, పన్ను లీకేజీలు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై, వివిధ రాష్ట్రాలు అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్ తదితర అంశాలపై కమిటీ చర్చించడం జరిగింది. వే బిల్లులు, వాహన్, ఫాస్టగ్ తదితర అంశాలపై చర్చించడం జరిగింది.. డేటా అనలిటిక్స్ ద్వారా, జీఎస్టీ డేటాను అనాలిసిస్ చేయడం ద్వారా తీసుకోవలసిన చర్యలపై కూలంకషంగా చర్చించడం జరిగింది. పంజాబ్, ఛత్తీస్ ఘడ్, బీహార్, గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఆయా రాష్ట్రాలు జీఎస్టీ పన్నుల వసూలుకు, పన్ను ఎగవేతకు పాల్పడే వారిపై నిబంధనల మేరకు తీసుకుంటున్న చర్యలపై, ఇన్నోవేటివ్ చర్యలపై చర్చించడం జరిగింది. జీఎస్టీ అమలులో ఆంధ్రప్రదేశ్ లో చేపడుతున్న పలు చర్యలపై, బెస్ట్ ప్రాక్టీసెస్ పై వివరించడం జరిగింది. ఏ.ఐ ఎనేబుల్డ్ యాప్ జీఎస్టీ అధికారులకు ఎంతగానో ఉపయోగ పడుతోందని, ఆటోమేటెడ్ వెరిఫికేషన్ ద్వారా 37 జీఎస్టీ రిటర్న్లు క్షణాల్లో డౌన్లోడ్ చేసుకోవచ్చని, జ్ఞాన క్షేత్రం అనే కాంప్రహెన్సివ్ డిజిటల్ ప్లాట్ఫారం ద్వారా జీఎస్టీ వివరాలు, స్టాండర్డ్ ఆపరేటింగ్ సిస్టమ్, బెస్ట్ ప్రాక్టీసెస్ అందుబాటులో ఎంతగానో ఉపయోగకరంగా ఉన్నదని, అనలిటిక్స్, ఎన్ఫోర్స్మెంట్ తదితర అంశాలను కమిటీ కి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ నేటి సమీక్ష ఎంతో ఫలవంతంగా జరిగిందని, పలు రాష్ట్రాలు అమలు చేస్తున్న డేటా అనలిటిక్స్, ఎన్ఫోర్స్మెంట్ విధానాలు పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తరపున తాను కోరుకునేది ఏమంటే జీఎస్టీ డేటా యాక్సెస్ అన్ని రాష్ట్రాల ఇంట్రా స్టేట్ అండ్ ఇంటర్ స్టేట్ స్థాయిలోని సమాచారం లైవ్ గా యాక్సెస్ అందుబాటులో ఉంటే పన్ను ఎగవేతదారులను కట్టడి చేయడానికి, బెస్ట్ ప్రాక్టీసెస్ అమలుకు ఇంటర్ డిపార్ట్మెంటల్ అనుసంధానం చేస్తూ లైవ్ సమాచారం అందుబాటులో ఉండేలా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తో చేస్తే ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని పటిష్టమైన వ్యవస్థ ఏర్పడుతుంది అని తెలిపారు. నేటి జీఎస్టీ రెవెన్యూ అనలిటిక్స్ పై మంత్రుల బృందం సమావేశం ఫలవంతమైనదని, వచ్చే సమావేశంలో మరింత విస్తృతంగా పురోగతితో చర్చిస్తామని, కమిటీ నేతృత్వం వహించిన గోవా ముఖ్యమంత్రి తెలిపారు.

# సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి...

జాయింట్ కలెక్టర్ శివ నారాయణన్ శర్మ...

జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో

విభిన్న ప్రతిభావంతులకు ఉచిత కృత్రిమ కాళ్ళు పంపిణీ:



అనంతపురం, **కదిలించే వార్త/ జులై 04:** సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవాదృక్పథాన్నిఅలవర్చుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం అనంతపురం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో చెన్నైకు చెందిన ఫ్రీడమ్ ట్రస్ట్ సంస్థ అధినేత డాక్టర్ సుందర్ మరియు ట్రస్ట్ సభ్యులు సుదర్శన్ రెడ్డి, సేవేక్స్ టెక్నాలజీస్ సంస్థ అధినేత శ్రీమతి లతా జోషి, ముంబై వారి సౌజన్య సహకారాలతో అర్హులుగా గుర్తించిన 195 మందికి సుమారు రూ .25 లక్షల విలువ కలిగిన కృత్రిమ కాళ్లు మరియు చేతి కర్రలు జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది నిరుపేదలు వివిధ కారణాలతో విభిన్న ప్రతిభావంతులు గా ఉంటారని అలాంటి వారిని ప్రస్తుత దాతలు మానవతా విలువలతో సేవా దృక్పథంతో ఒక్కొక్క కృత్రిమ కాలు ఖరీదు రూ.12,000/- కలిగిన వాటిని ఉదారభావంగా ఉచితంగా అందజేయడం ఎంతో స్ఫూర్తిదాయకమని , సాటి మనుషుల కష్టాలను గుర్తించి వారిని తమవంతుగా ఆదుకున్నప్పుడే జీవితానికి ఒక సార్థకత లభిస్తుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఇలాంటి సేవ తత్పరత కలిగిన వారిని ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు పెంపొందించుకోవలసిన అవసరం ఉందని అన్నారు. అనేక ప్రాంతాలలో ఎటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు దాతలను జాయింట్ కలెక్టర్ అభినందించారు. అనంతరం విభిన్న ప్రతిభావంతులకు ఉచిత కృత్రిమ కాళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మలోలా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన మరియు విభిన్నప్రతిభావంతుల సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టాదారులు తప్పనిసరిగా రైతు గుర్తింపు కార్డు రిజిస్ట్రేషన్ చేపించాలి

ఏఈఓ అహ్మద్ రజావ్,



పరకాల **కదిలించే వార్త/ జులై 04:** హనుమకొండ జిల్లా పరకాల మండలం పోచారం గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ( రైతు గుర్తింపు కార్డు) నమోదు చేయడం జరిగినది కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ అనే కార్యక్రమం ద్వారా పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న ప్రతి ఒక్క రైతుని ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసి ప్రతి రైతుకు 14 అంకెల ఫార్మర్ ఐడిని కేటాయించడం జరుగుతుందని ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం నుంచి రైతులకు వచ్చే ప్రభుత్వ పథకాలు వర్తించబడుతాయీ కావున పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉన్న రైతులు మీ యొక్క ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుని 14 అంకెల ఐడిని పొంది భద్రపరుచుకోగలరు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకొనుట కొరకు ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకి అనుసంధానించబడిన (లింక్ అయినా)మొబైల్ ను రైతు స్వయంగా తీసుకొని తీసుకురావాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ అహ్మద్ రజావ్, గ్రామ పంచాయతీ అధికారి మిట్టపెల్లి శ్రీనివాస్, పరకాల మార్కెట్ డైరెక్టర్ బుడిమె రాజయ్య, ఇప్ప రాజేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జీవితం ఆదర్శనీయం

పలువురు వక్తల వెల్లడి...

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

వేడుకల్లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్,

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ .వి. ఐఏఎస్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తదితరులు.

అనంతపురం, **కదిలించే వార్త/ జులై 04:** అనంతపురం జిల్లా కలెక్టర్ లోని రెవెన్యూ భువన్ నందు శుక్రవారం ఉదయం జిల్లా గిరిజన సంక్షేమ మరియు పర్యటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముందుగా గిరిజన పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రార్థన గీతం ఆలాపన జరిగింది. అనంతరం ముఖ్య అతిథులు జ్యోతి ప్ర చేసి అల్లూరి చిత్రపటానికి పుష్పాంజలి చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సవాధ్యక్షులు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు అన్నది ఒక పేరు కాదని అది ఒక సమూహ శక్తి, స్వతంత్ర సంగ్రామ భేరి అని పేర్కొన్నారు. ఉత్తర భారత దేశంలో స్వతంత్రోద్యమం ఎగసిపడుతుంటే తెలుగు రాష్ట్రంలోని పశ్చిమగోదావరి జిల్లా అడవుల్లో అగ్నికణంలా అల్లూరి సీతారామరాజు పుట్టారని అన్నారు. తెల్లవారి బానిస సంకెళ్లకు వ్యతిరేకంగా మొదట పోరాటం చేసిన వీరుడు సీతారామరాజు అన్నారు. మన్యం ప్రాంతంలో గిరిజనులు సమీకరించి బ్రిటిష్ ప్రభుత్వం పై తిరుగుబాటు చేశారన్నారు. కొన్నేళ్లపాటు సమరశీల ఉద్యమాలకు అల్లూరు సీతారామరాజు నాయకత్వం వహించి.. స్వతంత్రం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయలేదన్నారు. తెల్లవాడి తుపాకీ గుళ్లకు రొమ్ము విరిచి ఎదురు నిలబడి ప్రాణ త్యాగం చేసి స్వతంత్ర ఉద్యమ జ్వాలలను రగిలించి వెళ్లారన్నారు. ఆ మన్యం వీరుని స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు పెద్ద పీట వేస్తోందన్నారు. ఎంపీ నిధుల్లో 25 లక్షలరూపాయలు కచ్చితంగా వారికి ఖర్చు పెట్టేలా ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. సింగనమల నియోజకవర్గం లోని బుక్కరాయసముద్రంలో రూ.4 కోట్లతో గురుకుల పాఠశాల నిర్మాణం చర్యలు ప్రభుత్వం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే అనంతపురంమున్సిపాలిటీలో ఎస్టీలకు 7 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పలువురు గిరిజన సంఘాల ప్రతినిధులు తనను కోరారని ఈ అంశంలో వచ్చే కౌన్సిల్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. విద్యార్థులకు అదనంగా గురుకుల పాఠశాలలో సీట్లు పెంచాలని విజ్ఞప్తి చేశారని.. ఈ విషయాన్ని రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సీట్లు పెంచేలా చూస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు. అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవితం మనందరికీ ఒక గర్వకారణమే కాక ఒక



మార్గదర్శక శిఖరంగా నిలుస్తోందని అని అన్నారు. అల్లూరి చూపిన ధైర్యం త్యాగం దేశభక్తి మనమందరం స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు సేవలను చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. తన పార్లమెంట్ పరిధిలో ఉన్న గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన మేరకు చర్యలు తీసుకొని గిరిజన అభ్యున్నతికి కృషి చేస్తామని ఎంపీ తెలిపారు. సింగనమల నియోజకవర్గం లోని బుక్కరాయసముద్రం మండల పరిధిలో గిరిజనుల విద్యార్థుల కోసం ఎంపీ నిధుల ద్వారా సుమారు రూ.4 కోట్ల తో నూతనంగా గురుకుల పాఠశాల నిర్మాణం పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా గిరిజన సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు త్యాగాన్ని భారతదేశం మర్చిపోలేదని 1986లో భారత ప్రభుత్వం ఆయనపై స్మారక పోస్టల్ స్టాంప్ ను విడుదల చేసినట్లు ఎంపీ తెలిపారు. అలాగే స్వాతంత్ర అమృత మహోత్సవాలలో భాగంగా 22 సంవత్సరం లో అల్లూరి 125వ జయంతిని పురస్కరించుకొని విశాఖపట్నం జిల్లాలోని ప్రాంతాన్ని ఆయన పేరుట అల్లూరి సీతారామరాజుల్లగా మార్చడం రాష్ట్ర చరిత్రలోనే ఒక కీలక ఘట్టమని మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జీవితం స్వాతంత్ర చరిత్ర లో అజరామరంగా నిలిచిపోతుందని ఎంపీ తెలిపారు. అంతేగాక ఇటీవల విశాఖపట్నంలో జరిగిన ప్రపంచ యోగ దినోత్సవం నాడు సుమారు 25 వేల మంది గిరిజన విద్యార్థులు యోగా కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం పట్ల గౌరవ దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక అభినందనలు ప్రశంసలు తెలియజేసినట్లు ఎంపీ గుర్తు చేశారు. గిరిజన సమాజాభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి.

ఐఏఎస్ మాట్లాడుతూ నేటి యువత అల్లూరి దేశభక్తిని ఆదర్శంగా తీసుకోవాలని, వారి ఆశయాలకు అనుగుణంగా స్ఫూర్తిదాయకంగా దేశానికి సేవలందించాలని పిలుపునిచ్చారు. స్వరాజ్య సంగ్రామం చరిత్రలో జాతికి అల్లూరి సీతారామరాజు చేసిన సేవలు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖింప బడతాయన్నారు.



ముఖ్యంగా స్వాతంత్రం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేసిన మహనీయుడని కలెక్టర్ తెలిపారు. గిరిజనుల ప్రజల సంక్షేమం, అభివృద్ధి తో పాటు హక్కుల సాధనకు అల్లూరి సీతారామరాజు చేసిన సేవలు ఎన లేనివని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు దేశభక్తి కలిగిన మహనీయుడని మానవతావాదిగా నాయకత్వ లక్షణాలతో విలక్షణమైన వ్యక్తిత్వాన్ని కలిగి నిత్యం ధ్యానం పూజలతో జీవన శైలి ని కొనసాగిస్తూ గొప్ప స్వాతంత్ర సమరయోధుడిగా అవతరించారని జాయింట్ కలెక్టర్ తెలిపారు. గిరిజన తెగలకు సంబంధించిన మాన్యం ప్రాంతాల్లోని గిరిజన ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి వారి సమస్యల పట్ల చెల్లించి ఆనాడు బ్రిటిష్ వారితో పోరాడి మాన్యప్రాంత ప్రజలకు ఎంతో న్యాయం చేశారని అతి చిన్న వయసులోనే వీరమరణం పొందిన అల్లూరి సీతారామరాజు సేవలను గుర్తించి ప్రభుత్వం నేడు అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుండే మహనీయుల త్యాగాలను గుర్తుంచుకోవాలని, స్వాతంత్ర సమరం కోసం పోరాడిన గొప్ప పోరాటయోధుడైన అల్లూరి జీవితాన్ని తెలుసుకొని స్ఫూర్తిదాయకులు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ సంఘాలకు చెందిన ప్రతినిధులు కార్పొరేషన్ డైరెక్టర్లు కూడా అల్లూరి సీతారామరాజు జాతికి చేసిన సేవలు గురించి కార్యక్రమంలో వివరించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన అనంతపురం గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన స్నేహలత విద్యార్థిని అల్లూరి సీతారామరాజు వేషధారణ పాత్ర ఆహుతలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డీఆర్వో మలోలా ,. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయులు, పర్యాటకశాఖ అధికారి జయ కుమార్ , గిరిజన పాఠశాలల విద్యార్థులు వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, నాయకులు సాకే లక్ష్మీనరసింహ, సుధాకర్ యాదవ్, దలవాయి వెంకటనారాయణ, వన్నురప్ప, నెట్టెం బాలకృష్ణ, దాదా ఖలందర్, ఇస్మాయిల్, బండి కాశీ విశ్వనాథ్, ఈడిగ నాగభూషణం, వేలూరు మారుతి నాయుడు, డాక్టర్ హరి, మనోహర్, రామకృష్ణ, పలువురు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల ప్రతినిధులు ,విజిలెన్స్ కమిటీ సభ్యులు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15వ తేదీకి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులతో అనుసంధానం చేయాలి

పీ4పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



పుట్టపర్తి, **కదిలించే వార్త/ జులై 04:** వచ్చే ఆగస్టు 15వ తేదీకి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులతో అనుసంధానం చేయాలన్న లక్ష్యంతో ముందుకు పోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి పీ4పై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎమ్మెల్యేలతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ తో పాటు జేసి అభిషేక్ కుమార్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్రంలోని వెనుకబడిన 20% బంగారు కుటుంబాలకు మార్గదర్శుల అనుసంధానంతో ఆర్థిక, సాంకేతిక, వృత్తిపరమైన సహాయాన్ని అందించడం. ప్రతీ మార్గదర్శి కనీసం ఒక బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకొని వారికి శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చురుకుగా పని చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి తెలియజేశారు. ప్రతి సంవత్సరం %ూ%4 వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, ఉత్తమ ఫలితాలు సాధించిన జిల్లాలకు పురస్కారాలు అందించబడతాయన్నారు. ప్రజల్లో ఈ కార్యక్రమంపై అవగాహన పెంపొందించేందుకు అన్ని జిల్లాల కలెక్టర్లు శిక్షణా కార్యక్రమాలు, సమావేశాలు, వర్క్‌షాప్‌లు నిర్వహించి మార్గదర్శులను గుర్తించి, వారికి బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు అంటే వ్యక్తి కాదు సమూహ శక్తి, సంగ్రామ భేరి

అల్లూరి జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

కలెక్టరేట్ లో ఘనంగా మన్యం

వీరుడు అల్లూరి జయంతి వేడుకలు

హాజరైన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎంపీ అంబికా,

కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్

మున్సిపాల్టీలో ఎస్టీలకు 7శాతం రిజర్వేషన్లు

కల్పించేలా చూస్తామన్న దగ్గుపాటి

అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ జులై 04:** అల్లూరి సీతారామరాజు అన్నది ఒక పేరు కాదని అది ఒక సమూహ శక్తి, స్వతంత్ర సంగ్రామ భేరి అని అనంతపురం నియోజకవర్గ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ లో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్,



జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ తో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మన్యం వీరుడు అల్లూరి చిత్రపటానికి ఎమ్మెల్యే దగ్గుపాటి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తర భారత దేశంలో స్వతంత్రోద్యమం



ఎగసిపడుతుంటే తెలుగు రాష్ట్రంలోని పశ్చిమగోదావరి జిల్లా అడవుల్లో అగ్నికణంలా అల్లూరి సీతారామరాజు పుట్టారని అన్నారు. తెల్లవారి బానిస సంకెళ్లకు వ్యతిరేకంగా మొదట పోరాటం చేసిన వీరుడు సీతారామరాజు అన్నారు. మన్యం ప్రాంతంలో గిరిజనులు సమీకరించి బ్రిటిష్ ప్రభుత్వం పై తిరుగుబాటు చేశారన్నారు. కొన్నేళ్లపాటు



సమరశీల ఉద్యమాలకు అల్లూరు సీతారామరాజు నాయకత్వం వహించి.. స్వతంత్రం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయలేదన్నారు. తెల్లవాడి తుపాకీ గుళ్లకు రొమ్ము విరిచి ఎదురు నిలబడి ప్రాణ త్యాగం చేసి స్వతంత్ర ఉద్యమ జ్వాలలను రగిలించి వెళ్లారన్నారు. ఆ మన్యం వీరుని స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు పెద్ద పీట వేస్తోందన్నారు. ఎంపీ నిధుల్లో 25 లక్షల రూపాయలు కచ్చితంగా వారికి ఖర్చు పెట్టేలా ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. బుక్కరాయసముద్రంలో నాలుగు కోట్లతో గురుకుల పాఠశాల నిర్మించామన్నారు. మున్సిపాలిటీలో ఎస్టీలకు ఏడు



శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారని. ఇది వచ్చే కౌన్సిల్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. గురుకుల పాఠశాలలో సీట్లు పెంచాలని విజ్ఞప్తి చేశారని.. ఈ విషయాన్ని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి సీట్లు పెంచేలా చూస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో మలోల,



కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నురప్ప, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, దాదా ఖలందర్, బండి కాశీ విశ్వనాథ్, ఈడిగ నాగభూషణం, వేలూరు మారుతి నాయుడు, డాక్టర్ హరి, మనోహర్, రామకృష్ణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చిల్లర రాజకీయాలు మానుకో...

ఉషశ్రీ చరణ్ కు మంత్రి సవిత హెచ్చరిక

సోమందేపల్లి కేజీబీవీ హాస్టల్ ను మంత్రి సందర్శన

అస్వస్థతకు గురైన విద్యార్థినులకు పరామర్శ

హాస్టల్ లోని అన్ని గదులనూ పరిశీలన

పరామర్శ పేరుతో వైసీపీ రాజకీయాలు చేయడంపై ఆగ్రహం

వైసీపీ హయాంలో హాస్టళ్లను గాలికొదిలేశారు

కూటమి ప్రభుత్వం వసతి గృహాలకు ప్రాధాన్యమిస్తోంది...

మరమ్మతులతో పాటు మౌలిక వసతుల కల్పిస్తోంది..

సీట్లు, టీటీడీ లెటర్లు అమ్ముకున్న చరిత్ర ఉషశ్రీ చరణ్ ది..

పెనుకొండలో సొంత నిధులతో హాస్టల్ ను అభివృద్ధి చేశా...

హాస్టళ్ల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..? మంత్రి సవిత సవాల్

సోమందేపల్లి/సత్యసాయి, **కదిలించే వార్త/ జులై 04:** సోమందేపల్లి/సత్యసాయి : ఎంతో ఉజ్వలమైన భవిష్యత్తు కలిగిన విద్యార్థులతో చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని వైసీపీ నాయకులకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హితవు పలికారు. సోమందేపల్లి కేజీబీవీ హాస్టల్ చోటు చేసుకున్న బాధాకరమని, భవిష్యత్తు లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని స్పష్టంచేశారు. అస్వస్థతకు గురైన సోమందేపల్లిలోని కేజీబీవీ హాస్టల్ విద్యార్థినులను మంత్రి సవిత పరామర్శించారు. అనంతరం హాస్టల్ లోని తరగతి గదులను, విశ్రాంత గదులను, వంట గదిని, మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. కేజీబీవీ స్కూల్లో ఏడుగులు విద్యార్థులు గురువారం జ్వరంతో బాధపడ్డారని, వారికి వైద్యులు, ఏఎన్ఎం వైద్య సేవలందించారని తెలిపారు. అనంతరం మరికొందరు కూడా అస్వస్థతకు గురయ్యారన్నారు. ఇటీవలే విద్యా సంవత్సరం ప్రారంభమైందని, దీనివల్ల కొందరు విద్యార్థులు ఇంటిపై బెంగతో భోజనం చేయడం లేదన్నారు. అదే సమయంలో ఐరన్ ఫోలిక్ మాత్రలను విద్యార్థినులకు అందజేశారన్నారు. ఈ మాత్రల వల్ల కూడా చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వాటన్నింటి వల్ల విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని డీఎంహెచ్ వో కూడా తెలిపారని వెల్లడించారు. హాస్టల్ లో 232 మంది విద్యార్థినులు భోజనం చేయగా, కేవలం 17 మంది మాత్రమే అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. ఇప్పుడంతా ఆరోగ్యంగా ఉన్నారని వెల్లడించారు. తాగునీటి శాంపిల్ ను పరీక్షల నిమిత్తం పంపించామన్నారు. విద్యార్థినులు అస్వస్థతకు గురికావడం బాధాకరమని, భవిష్యత్తులో మరోసారి ఇటువంటి



ఘటనలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత భరోసా ఇచ్చారు. ఇదే విషయం హాస్టల్ సిబ్బందికి కూడా స్పష్టం చేశామన్నారు.

### విద్యా వ్యవస్థను గాడిలో పడతున్నాం

రాష్ట్రంలో విద్యా వ్యవస్థను గత పాలకులు గాలికొదిలేశారని, తమ ప్రభుత్వం గాడిలో పెడుతోందని మంత్రి సవిత మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడాది కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్ల అభివృద్ధికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. హాస్టళ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేసిందన్నారు. డైట్ బిల్లులు చెల్లించామని, హాస్టళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.



### పెనుకొండలో హాస్టళ్ల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

పెనుకొండలో బీసీ హాస్టళ్లకు మరమ్మతులు చేయించామని, మరో బీసీ హాస్టల్ భూమి పూజ చేశామని మంత్రి సవిత గుర్తు చేశారు. రూ.1.50 కోట్లతో గోరంట్లలో కేజీబీవీ హాస్టల్ నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. సోమందేపల్లిలో టైప్ 4 బాలిక వసతి గృహాన్ని రూ.50 లక్షలతో మరమ్మతులు చేశామన్నారు. ఏడాది కిందట ఇదే కేజీబీవీ హాస్టల్ కు వచ్చినప్పుడు తాగడానికి నీరు లేదని, కరెంటు లేదని, ఫ్యాన్లు లేవని అన్నారు. కనీస మౌలిక సదుపాయలు



సైతం లేక విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులుపడుతుండడాన్ని గమనించానని తెలిపారు. తక్షణమే హాస్టల్ మరమ్మతులకు నిధులిచ్చి అన్ని వసతులు కల్పించామన్నారు. రొద్దంలో రూ.20 కోట్లతో నూతన ఎంజేపీ స్కూల్ ను ప్రారంభించామన్నారు. పెనుకొండ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ పక్కనున్న ఎంజేపీ స్కూల్ ను తన సొంత నిధులు రూ.50 లక్షలతో మరమ్మతులు చేయించానన్నారు. మరో నూతన ఎంజేపీ స్కూల్ ను కూడా పెనుకొండకు తీసుకొచ్చినట్లు తెలిపారు. సత్యసాయి జిల్లాలోని బీసీ హాస్టళ్ల మరమ్మతులకు రూ. 3 కోట్లు వెచ్చించామన్నారు. సాంఘిక, గిరిజన సంక్షేమ హాస్టళ్ల మరమ్మతుల కోసం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేశామన్నారు. పెనుకొండలో అన్ని సంక్షేమ హాస్టళ్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. తనతో సహా పలువురు ప్రజాప్రతినిధులు తరుచూ హాస్టళ్లను సందర్శిస్తున్నారన్నారు.

### విద్యార్థులతో చిల్లర రాజకీయాలు మానుకో...

వైసీపీ నాయకులకు శవ రాజకీయాలు, చిల్లర రాజకీయాలు చేయడం అలవాటుగా మారిందని మంత్రి సవిత మండిపడ్డారు. సోమందేపల్లి కేజీబీవీ హాస్టల్ లో 70 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పిల్లలతోనూ చిల్లర రాజకీయాలు చేయడం సరికాదని మంత్రి హితవు పలికారు.

### సీట్లు, టీటీడీ లెటర్లు అమ్ముకున్న చరిత్ర నీది



'హాస్టళ్ల సీట్లు, తిరుమల లెటర్లు అమ్ముకున్న చరిత్ర నీది... ఈ విషయం కల్యాణదుర్గంలో ఏ చెట్టును అడిగినా... ఏ పుట్టను అడిగినా.. ఎవరిని అడిగినా చెబుతారు. మీ నాయకుడికి శవ రాజకీయాలు... నీకు చిల్లర రాజకీయాలు చేయడం అలవాటుగా మారిపోయింది' అని ఉషశ్రీ చరణ్ పై మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. కల్యాణదుర్గంలో ఎన్ని హాస్టళ్లు ఉన్నాయో నీకు తెలుసా... అయిదేళ్లలో ఏనాడయినా ఏ హాస్టల్ నైనా సందర్శించావా..? అని ప్రశ్నించారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి కల్యాణదుర్గం వచ్చిన సమయంలో ఓ దళిత బిడ్డను పొట్టన పెట్టుకున్న విషయం మరిచిపోయావా..? అని నిలదీశారు. ఆనాడు అంబులెన్స్ దారి ఇచ్చి ఉంటే ఆ దళిత బిడ్డ బతికి ఉండేదన్నారు. ఇటీవల జగన్ రెడ్డి వాహనం కింద దళితుడు పడి ప్రాణాలు కోల్పోతే.. ఈడ్చి పక్కన పడేశారన్నారు.

### హాస్టళ్ల అభివృద్ధిపై చర్చకు రా..

వైసీపీ నాయకులు మంచి సలహాలు సూచనలు ఇస్తే, స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి సవిత తెలిపారు. అంతేగాని విద్యార్థుల పేరుతో చిల్లర రాజకీయాలకు పాల్పడితే సహించేది లేదని మంత్రి సవిత హెచ్చరించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, సవితమ్మ అంటే ఏమిటో పెనుకొండతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. హాస్టళ్ల అభివృద్ధికి అయిదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలో ఏం చేశారు.. తమ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో తామేమి చేశామో చర్చకు సిద్ధమా..? అని ఉషశ్రీ చరణ్ కు మంత్రి సవిత సవాల్ విసిరారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హిందూపురం లోని ప్రభుత్వ మహిళా కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో జాబ్ మేళా :-

అభ్యర్థుల చెంతకు 15 ప్రముఖ కంపెనీలు :-

యువత లక్ష్యసాధన దిశగా చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే ఎంతటి కష్టతరమైన పనికూడా విజయవంతం అవుతుంది. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ



హిందూపురం, **కదిలించే వార్త/ జులై 04:** శుక్రవారం మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. దాదాపు 15 ప్రైవేట్ కంపెనీలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డా.యమ్. ప్రగతి మాట్లాడుతూ నియోజక వర్గంలో స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని, నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చదువుతో పాటు ప్రతి ఒక్కరిలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో స్కిల్ హబ్ సెంటర్ ను ఏర్పాటు చేశామని, అక్కడ వెళ్లి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని యువతకు సూచించారు. యువత లక్ష్యసాధన దిశగా చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే ఎంతటి కష్టతరమైన పనికూడా విజయవంతం అవుతుందన్నారు. ఆ దిశగా ఉద్యోగం విషయంలో కూడా యువతీ, యువకులు సీరియస్‌గా ముందుకు సాగాలన్నారు. జీవితంలో ఏదైనా సాధించాలనే కసి,తపన, లక్ష్యం ఉండాలని ఉద్యోగం చిన్నదా,పెద్దదా అనే ఆలోచన కంటే ముందు జీవితంలో స్థిరపడాలనే లక్ష్యం ఉండాలన్నారు. పనిచేసే కంపెనీకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. కొంత కాలం కష్టపడితే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. సమాజాన్ని తెలుసుకునేందుకు ఒక అడుగు బయటపెట్టి బాహ్య ప్రపంచాన్ని చూస్తే ఎన్నో అవకాశాలు లభిస్తాయన్నారు. నైపుణ్యాలు పెంపొందించుకుంటే మంచి అవకాశాలు లభిస్తాయని సూచించారు. ఈ జాబ్ మేళాకి 328 మంది హాజరువ్వగా 140 మంది యువతీ, యువకులు ఉద్యోగాలు సాధించటం జరిగింది. సెలెక్ట్ అయిన వారికీ నియామక పత్రాలు అందజేశామని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ తెలియజేశారు ఈ మెగా జాబ్ మేళాలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి బి.హరికృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ యమ్ ప్రగతి,వివిధ కంపెనీల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. బి. హరికృష్ణ జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శ్రీ సత్య సాయి జిల్లా.




# రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించండి

జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్




కొత్తచెరువు, **కదిలించే వార్త/ జులై 04:** రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ వైద్యులనుద్దేశించి అన్నారు. శుక్రవారం కొత్తచెరువు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రంలోని పలు వార్డులను ఆయన కలియతిరిగారు. అందుతున్న వైద్యం గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు మందుల స్టాక్, రికార్డుల నిర్వహణ, శుభ్రత, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్యం చాలా కీలకమని, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. శుభ్రత విషయంలో ఎలాంటి రాజీపడకూడదన్నారు. అనంతరం అదే కాంపౌండ్ లో నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణాన్ని పరిశీలించి పురోగతిపై ఆరా తీశారు. నాణ్యతతో రాజీ లేకుండా పనులను వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ మధుసూదన్, డ్యూటీ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది

ఆహారం కలుషితం - బాలికలకు అస్వస్థత..అనే వార్తపై జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఫైరోజ్ బేగం నివేదిక



పుట్టపర్తి, **కదిలించే వార్త/ జులై 04:** కస్తూర్బా వసతిగృహంలో కొంతమంది బాలికలకు అస్వస్థత ఏర్పడిన విషయమై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బాధిత విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం పూర్తిగా నిలకడగా ఉందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఫైరోజ్ బేగం తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా సోమందేపల్లి కస్తూర్బా వసతిగృహంలో అస్వస్థత - ఆహారం కలుషితమై 17 మంది బాలికలకు అస్వస్థత - వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థులు - వసతిగృహంలోనే చికిత్స అందిస్తున్న ప్రత్యేక వైద్య బృందం...అంటూ ఎలెక్ట్రానిక్ మీడియాలో వచ్చిన వార్తపై జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదేశాల మేరకు శుక్రవారం డిఎంహెచ్ఓ డా. ఫైరోజ్ బేగం నివేదికను సమర్పించారు. సోమందేపల్లి గ్రామంలోని కెజీబీవీ హాస్టల్‌లో ఉదయం నుండి విద్యార్థులకు విరేచనాల సమస్యలు తలెత్తినట్టు సమాచారం అందింది. ఉదయం 8:00 గంటల సమయంలో ఐదు మంది విద్యార్థినులు విరేచనాలతో బాధపడుతున్నట్టు హాస్టల్ వార్డెన్ పీహెచ్ సి వైద్యాధికారి తెలియజేయగా ..వెంటనే ప్రాథమిక చర్యలు తీసుకొని పెనుగొండ డిప్యూటీ డిఎం %డ% హెచ్ ఓ మంజువాణి హాస్టల్‌ను సందర్శించి ..ఈ విషయాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ ఫిరోజ్ బేగం కు తెలియజేశారు. తక్షణమే వైద్య బృందం హాస్టల్‌కు వెళ్లి వైద్య సేవలు ప్రారంభించింది. మొత్తం 232 మంది విద్యార్థులు హాస్టల్‌లో ఉండగా.. ప్రస్తుతం 25 మంది విద్యార్థులకు డయేరియా లక్షణాలు కనిపించగా.. అందులో ఏడు మందికి అవుట్‌పేషెంట్ చికిత్స, 18 మందికి ఇన్‌పేషెంట్ చికిత్స అందిస్తున్నాము. ఇంకా ఏడు మందికి జ్వర లక్షణాలు మాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. సాంబార్ కలుషితం కావడంతో డయేరియాకు దారితీసిందని అనుమానిస్తున్నామని, దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరుపుతామనిప్రస్తుతం వైద్య శిబిరం కొనసాగుతోందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఫైరోజ్ బేగం తెలిపారు.



# తాను మంత్రిగా ఉన్నప్పుడే అన్న క్యాంటీన్లకు తొలి అడుగు పడింది

రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో అన్న క్యాంటీన్ కు భూమి పూజ

3నెలల్లో నిర్మాణం పూర్తి చేసి.. 3పూటలా భోజనం అందిస్తామన్న పరిటాల సునీత

పేదల నోటి ముద్ద లాగిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి

మాట ఇచ్చిన ప్రకారం అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామన్న సునీత



రాప్తాడు నియోజకవర్గం, **కదిలించే వార్త/ జులై 04:** రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు తొలి అడుగు పడింది. ఎమ్మెల్యే పరిటాల సునీత రాప్తాడులోని పాత హాస్పిటల్ సమీపంలో అన్న క్యాంటీన్ కు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. క్యాంటీన్ కు భూమి పూజ చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో తాను పౌరసరఫరాలశాఖ మంత్రిగా ఉన్నప్పుడే రాష్ట్రంలో అన్న క్యాంటీన్లకు తొలి అడుగు పడిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు అప్పట్లో ఛత్తీస్ ఘడ్, చెన్నై ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్యాంటీన్లను పరిశీలించామన్నారు. ఛత్తీస్ ఘడ్ లో క్యాంటీన్ల కంటే చెన్నై ప్రాంతంలో ఏర్పాటు చేసిన అమ్మ క్యాంటీన్లు ఎంతో బాగున్నాయన్నారు. అక్కడ భోజనం రుచితో పాటు, పూర్తి పరిశుభ్రమైన వాతావరణంలో క్యాంటీన్లు ఉండేవన్నారు. తాము అందించిన రిపోర్ట్ ప్రకారం రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. అయితే జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడ చంద్రబాబుకి మంచి పేరు వస్తుందోనన్న దురాలోచనతో క్యాంటీన్లను మూసివేయించారన్నారు. పేదివాడి నోటి వద్ద ముద్ద లాగిన దుర్మార్గుడు జగన్ అని మండిపడ్డారు. కానీ మేము వచ్చాక అన్న క్యాంటీన్లను పునఃప్రారంభిస్తామని హామీ ఇచ్చామని.. ఇచ్చిన మాట ప్రకారం క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇందులో భాగంగా కొత్తగా రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరిన వెంటనే మంజూరు చేశారన్నారు. ఇక్కడ జాతీయ రహదారికి ఆనుకుని అందరికీ కనిపించేలా క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. రాప్తాడుకు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు, కూలీలతో పాటు జాతీయ రహదారి మీదుగా వెళ్లే వారికి కూడా ఇది ఉపయోగపడుతుందన్నారు. ప్రతి రోజు ఒక పూటకు 3వందల మందికి పైగా, 5రూపాయలకే ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం అందిస్తామన్నారు. ఎవరైనా తమ పుట్టిన రోజులు, పెళ్లి రోజులు ఇతర శుభకార్యాల సమయంలో ఇక్కడ భోజనం పెట్టిస్తే బాగుంటుందన్నారు. ఇందుకు దాతలు ముందుకు రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మూడు నెలల్లోపు అన్న క్యాంటీన్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని.. అయితే రెండు నెలల్లోపే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# అల్లూరి స్ఫూర్తిదాయక జీవితం అందరికీ ఆదర్శం

ఘనంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి మహోత్సవం

జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్




పుట్టపర్తి, **కదిలించే వార్త/ జులై 04:** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిదాయక జీవితం, అందరికి ఆదర్శమని, వారి త్యాగాలను మరువకుండా తప్పక స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు 128వ జయంతి మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పాటు.. డిఆర్వో విజయసారధి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ..అల్లూరి సీతారామరాజు గారి జీవితం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. 1897 జూలై 4న సూర్యనారాయణమ్మ, వెంకటరామరాజు దంపతులకు జన్మించిన అల్లూరి సీతారామరాజు చిన్ననాటి నుంచే దైవభక్తి, దానగుణం, నాయకత్వ లక్షణాలతో విలక్షణమైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉన్నారన్నారు. నిత్యం ధ్యానం, పూజలతో జీవనశైలి కొనసాగించిన ఆయన, స్వాతంత్ర్య సమరయోధుడిగా అవతరించారని తెలిపారు. మన్యం ప్రాంతంలోని గిరిజనుల బాధలను దగ్గరగా గమనించి, తెల్లదొరల దమన రాజకీయానికి వ్యతిరేకంగా గళమెత్తిన అల్లూరి సీతారామ రాజు, ప్రజల్లో చైతన్యం నింపి, వారికి ధైర్యసాహసాలను కలిగించి పోరాట మార్గాలు నేర్పించారన్నారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అన్నారు. ఇతను జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అని తెలిపారు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే చాలా పరిమిత వనరులతో బ్రిటీష సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొని వీర మరణం పొందిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఆయన త్యాగం భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో ఒక చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోయిందని కలెక్టర్ అన్నారు. ధ్యానం, దైవభక్తి, ధైర్యసాహసాల సమ్మేళనమైన అల్లూరి జీవితచరిత్ర యువతకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని, ఆయన ఆశయాలు, చూపిన మార్గం నేటి తరాలందరికీ మార్గదర్శకంగా ఉండాలని కలెక్టర్ టి.ఎస్. చేతన్ ఆకాంక్షించారు. అంతకుముందు శ్రీ అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి కలెక్టర్, డిఆర్వో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సూర్య నారాయణ రెడ్డి, రామసుబ్బయ్య, కలెక్టరేట్ ఏవో వెంకట నారాయణ, పర్యాటక శాఖ మేనేజర్ ప్రతాప్, కలెక్టరేట్ సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇది తొలి అడుగు మాత్రమే.. నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చూస్తారు

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

పింఛన్లు, రేషన్ కార్డులు, ఇంటి స్థలాలపై విజ్ఞప్తులు

త్వరలోనే 3సెంట్లతో ఇళ్లు నిర్మించి ఇస్తామన్న ఎమ్మెల్యే సునీత

ముక్తాపురంలో ఇళ్ల నిర్మాణాన్ని రోల్ మోడల్ గా చేశామన్న సునీత





రాప్తాడు నియోజకవర్గం, **కదిలించే వార్త/ జులై 04:** ఏడాది కాలంలో తాము చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలకు ఇది తొలి అడుగు మాత్రమేనని.. రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి, సంక్షేమం చూస్తారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలం ముక్తాపురం గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. గ్రామంలో మొత్తం 98శాతం మంది కూటమి పాలన చాలా బాగుందని చెప్పగా.. ఒకరిద్దరు మాత్రం ఫర్వాలేదు అని చెప్పారు. దీనికి గల కారణాలను కూడా ఎమ్మెల్యే సునీత తెలుసుకున్నారు. తమకు గత ప్రభుత్వంలో పింఛన్లు, రేషన్ కార్డులు తొలగించారని.. అందువలన సంక్షేమ పథకాలు రావడం లేదన్నారు. ఇది వైసీపీ నాయకులు కక్షతో చేసిన నిర్వాకం అని.. త్వరలోనే మీకు రేషన్ కార్డులతో పాటు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత టీడీపీ హయాంలోనే నిర్మించిన మోడల్ కాలనీని ఆమె సందర్శించారు. ఆ రోజు మీరు ఇచ్చిన ఇళ్ల వలన తాము ఎంతో సంతోషంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ముక్తాపురంలో నిర్మించిన మోడల్ కాలనీని అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సందర్శించారన్నారు. ఈ నిర్మాణాలను చూసి దీనిని రోల్ మోడల్ గా తీసుకోవాలని గృహ



నిర్మాణశాఖకు ఆదేశిలిచ్చారని గుర్తు చేశారు. ఈ ఏడాది కాలంలో అనేక హామీలు నెరవేర్చామని.. ఇందులో తల్లికి వందనం, పింఛన్ల పెంపు, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు ప్రారంభం వంటివి ఉన్నాయన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు 20వేలు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం వంటి పథకాలు కూడా ప్రారంభమవుతాయన్నారు. తాము అంతా చేశామని చెప్పుకోవడానికి రాలేదని.. ఇప్పుటి వరకు అందించిన వాటి గురించి చెబుతూ ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి వచ్చామన్నారు. చాలా మంది ఇళ్ల స్థలాల గురించి అడిగారని.. త్వరలోనే గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి 3సెంట్లతో ఇంటి స్థలంతో పాటు పక్కా ఇళ్లు కూడా నిర్మించి ఇస్తామని చెప్పారు. గ్రామంలో నాగులకట్ట నిర్మాణం, కాలనీలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు వంటివి తన దృష్టికి తీసుకొచ్చారని.. వాటిని కూడా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు... అనంతరం కనగానపల్లి మండల కేంద్రంలో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్షిత త్రాగునీటి కేంద్రాన్ని ప్రారంభించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ వాటర్ ప్లాంట్ నిర్లక్ష్యానికి గురికాగా.. కూటమి ప్రభుత్వం వచ్చాక.. 3.50లక్షల నిధులతో మరమ్మతులు చేయించారు. ఈ వాటర్ ప్లాంట్ ను స్థానిక నేతలు, అధికారులతో కలసి ప్రారంభించారు.

# సరికొత్త ఆవిష్కరణతో గ్యాస్,విద్యుత్ ధరలకు చెక్......

పురాతన వంట రుచులకు పురుడుపోయనున్న వుడ్ స్టవ్.....




గార్లదిన్నె **కదిలించే వార్త/ జులై 04:** కొత్త ఆలోచనలు సరికొత్త ఆవిష్కరణలతో పాశ్చాత్య ప్రపంచంలో పరుగులు పెడుతున్న మానవ మనుగడకు ప్రస్తుత ఆహారపు అలవాట్లు ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీసే స్థాయికి తీసుకెళ్తున్నాయి. అందుకే అధునాతన యుగంలో కూడా పురాతన ఆహారపు అలవాట్లను మానవుడు క్రమక్రమంగా అలవర్చుకోవడం ప్రారంభిస్తున్నాడు. అప్పటి ఆహారపు అలవాట్ల వల్లే ఆనాటి ప్రజలు దృఢంగాను మరియు శక్తివంతంగానూ ఉండే వాళ్లని మన తాతల కాలం నాటి వ్యక్తులు చెప్తూనే ఉంటారు. అప్పటి వంటలకు అంత రుచిని అందించటంలో కట్టెల పొయ్యి రాతిరోలు లాంటి పురాతన వంట పనిముట్లు ప్రధాన పాత్ర పోషించాయని చెప్పవచ్చు. ప్రస్తుత జనరేషన్లో అధికంగా డిమాండ్ ఉన్న వ్యాపారాన్ని ఆదాయ వనరుగా ఎంచుకుంటు తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. అదే తరుణంలో మన అనంతపురం జిల్లాలో సింగనమల మండలంలో కల్లుమడి గ్రామ శివారులలో వుడ్ స్టవ్ పేరుతో సరికొత్త ఆవిష్కరణను పరిచయం చేస్తున్నారు స్థానిక శూల కంపెనీ వారు. ఈ అధునాతన టెక్నాలజీ యుగంలో పురాతన ఆహారపు అలవాట్లను రుచులను మళ్లీ తిరిగి ప్రజలకు అందించి మరియు పూర్వ ఆరోగ్యపు అలవాట్లను తిరిగి ప్రజలకు పరిచయం చేయటానికి ఇటువంటి ఆవిష్కరణను అందించేందుకు సంసిద్ధమయ్యామంటూ కంపెనీ యాజమాన్యం చెప్పుకొస్తోంది. ఈ వుడ్ స్టవ్ ద్వారా గ్యాస్ మరియు కరెంటు ధరలను తగ్గించి డబ్బు ఆదా చేయడంతో పాటు పాతకాలం నాటి స్వచ్ఛమైన రుచులను ఆస్వాదించవచ్చు అంటూ తయారీదారులు చెప్పుకొస్తున్నారు. చూడటానికి అచ్చం గ్యాస్ స్టవ్ లాగే కనిపిస్తూ ఎక్కడికైనా తేలికగా తీసుకువెళ్లడానికి అనుకూలంగా ఉండే ఈ వుడ్డుస్టవ్ గృహిణి మహిళలకు మరియు పెద్ద పెద్ద హోటల్లు రెస్టారెంట్లకు ఖర్చు తగ్గించే చాలా మంచి ఉపకరణమని చెప్పవచ్చు. ఈ పరికరం ద్వారా చాలా తక్కువ వంటచేరుకును ఉపయోగించి ఎక్కువ మోతాదులో వంట చేసుకునేందుకు అణువుగా ఉండే విధంగా కంపెనీ వీటిని రూపొందించడం జరుగుతోంది. ఇక వీటి వాడుక విషయానికి వస్తే గుండ్రని పొయ్యి లాంటి ఆకారంతో తక్కువ కలపను ఉపయోగించి మనం ప్రతిరోజు ఉపయోగించే మొబైల్ చార్జింగ్ కు ఉపయోగించే దానికంటే అతి తక్కువ కరెంటు ఖర్చు చేయగల చిన్నపాటి బ్లోయర్ తో ఈ పరికరం నడుస్తుంది. అంతేకాకుండా ప్రతిరోజు ఉపయోగించే గ్యాస్ స్టవ్ లో లాగా వీటిలో కూడా మంటను ఎక్కించడానికి తగ్గించడానికి కూడా సర్దుబాటు ఉండటం కూడా విశేషం. అంతేకాకుండా కట్టెలు ఉపయోగించడం వల్ల వచ్చే పొగను కూడా నివారించేందుకు ఇది ఒక ఉత్తమ పరికరం అని చెప్పవచ్చు. ఎందుకంటే ఈ పరికరం మండే ముందు కేవలం కొన్ని సెకండ్లు మాత్రమే పొగ వచ్చి తరువాత ఆగిపోతుందని ఆ తరువాత వంట పూర్తి అయినా కూడా పొగ వెలువడదని ఇది పూర్తి సురక్షితమని తయారీదారులు చెప్తున్నారు. వీటి తయారీలో మొత్తం ఇనుముని ఉపయోగించటం వల్ల వాటి వాడుకలో ఎటువంటి ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తవని తయారీదారులు చెప్తున్నారు. ప్రస్తుతం మార్కెట్లో ఈ పరికరం యొక్క అమ్మకాలు రోజురోజుకీ పెరుగుతూ ఎక్కువ ప్రజాదరణ పొందుతోంది. ఈ పరికరం ఇంట్లో వంట చేసే గృహిణిల దగ్గరి నుంచి పెద్దపెద్ద రెస్టారెంట్లలో పని చేసే మాస్టర్ చెఫ్ లు కూడా ఉపయోగించే విధంగా కంపెనీ తయారీదారులు వీటిని అందుబాటులోకి తీసుకురావడం జరుగుతోంది. ఇక వీటి ధరల విషయానికి వస్తే పేదవారి నుండి మిడిల్ క్లాస్ మరియు ధనికులు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా ప్రారంభ ధర 5 వేల నుండి కమర్షియల్ వినియోగదారుల కోసం 50 వేలు మరియు వాటి కెపాసిటీని బట్టి అంతకుమించి వీటి ధరలు అందుబాటులో ఉన్నాయని తయారీదారులు తెలియజేస్తున్నారు. అందువల్లనే ఈ పరికరం మార్కెట్లో అందుబాటులోకి వస్తే రాబోయే రోజుల్లో గ్యాస్ మరియు కరెంటు ధరల నుండి ప్రజలు విముక్తి పొందే పరిస్థితులు రానున్నాయని తయారీదారులు తెలియజేస్తూ తమ కంపెనీ యొక్క పరికరాన్ని ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నట్టు తెలియజేశారు. ప్రస్తుతం పరికరం కొనుగోలు చేయదలుచుకున్న వారు అనంతపురం జిల్లా సింగనమల మండలం కల్లుమడి గ్రామం శివారులో గల శుల వుడ్ స్టవ్ ఫ్యాక్టరీని సందర్శించవచ్చని లేదా వారి యొక్క కాంటాక్ట్ నెంబర్ 9285548554 ను సంప్రదించాలని తెలియజేశారు. ఈ పరికరం పై ప్రస్తుతం ఐదు శాతం డిస్కౌంట్లు అందిస్తూ అందరికీ అందుబాటులోకి తెచ్చామని తెలియజేస్తున్నారు. గృహిణి మహిళలకు అత్యంత అనుకూలంగా ఉండేటువంటి ఈ పరికరం అందుబాటులోకి వస్తే వారి కష్టం తగ్గడంతో పాటు రుచికరమైన భోజనం ఇంటిల్లిపాదికి అందించేందుకు ఎంతో ఉపయోగపడుతుంది, కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ ప్రోడక్ట్ ను వాడేందుకు ప్రస్తుతం ఆసక్తి చూపించడం జరుగుతుందని,రాబోయే రోజుల్లో వీటి యొక్క అమ్మకాలు మరింత పెరిగితే మరిన్ని ప్రధాన నగరాలలో వీటిని అందుబాటులో తెచ్చేందుకు ప్రయత్నం చేస్తామంటూ తయారీదారులు తెలియజేస్తున్నారు.



# మొహరం పండుగ ను ప్రశాంతంగా జరుపుకోండి.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు.

అందరూ సోదరభావంతో మెలగాలి.

జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్.



అన్నమయ్య జిల్లా, **కదిలించే వార్త/ జులై 04:** మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ శుక్రవారం ఓ ప్రకటనలో జిల్లా ప్రజలకు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలుంటాయన్నారు. గ్రామ పెద్దలు, చిన్న, పెద్ద తేడా లేకుండా ఉత్తేజభరితంగా జరుపుకునే ఈ వేడుకలలో అల్లర్లకు తావుండరాదన్నారు అందరూ సోదరభావంతో మెలగాలని సూచించారు. జిల్లాలో మొహరం పండుగ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగిసే విధంగా సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.చట్ట విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మొహరం వేడుకలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

# మొహరం పండుగ ను ప్రశాంతంగా జరుపుకోండి. ఎస్సై సాగర్

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు



నార్పల **కదిలించే వార్త/ జులై 04:** మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎస్సై సాగర్ శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలుంటాయన్నారు.అందరూ సోదరభావంతో మెలగాలి. కుళ్లాయి స్వామి వచ్చే భక్తులు మీ దగ్గర డబ్బులు నగలు జాగ్రత్తగా చూసుకోవాలని కోరడమైనది, గూగూడు గ్రామానికి వచ్చే కుళ్లాయి స్వామి భక్తుల రద్దీ ఎక్కువ ఉండటం వల్ల మీ వెంట వచ్చే పిల్లలు , పెద్దవారు జాగ్రత్తగా చూసుకోవాలని కోరుతున్నాను .మీకు ఎవరైనా అనుమానితులు కనిపిస్తే పక్కనున్న మా పోలీస్ బృందానికి తెలియజేయండి.గ్రామ పెద్దలు, చిన్న, పెద్ద తేడా లేకుండా ఉత్తేజభరితంగా జరుపుకునే ఈ వేడుకలలో అల్లర్లకు తావుండరాదన్నారు అందరూ సోదరభావంతో మెలగాలని సూచించారు. మండలాల్లో మొహరం పండుగ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగిసే విధంగా సహకరించాలని ఎస్ఐ సాగర్ కోరారు.చట్ట విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710